ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



మంగళవారం | 16-06- 2026 | సంపుటి: 17, సంచిక: 73, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆




## తెలంగాణపై కేంద్రం

# తీవ్రమైన వివక్ష..

### కిషన్ రెడ్డిపై రేవంత్ సంచలన వ్యాఖ్యలు

- కేసీఆర్ పాలనలో మెట్రో విస్తరణ జరగలేదు
- మెట్రో నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయ్
- సెకండ్ ఫేజ్ మెట్రో విస్తరణ.. కేంద్రంపై ఒత్తిడి తెచ్చాం
- రాష్ట్ర ప్రభుత్వ హామీ ఇచ్చినా కూడా.. లోన్ డబ్బు విడుదల కాలేదు
- కిషన్ రెడ్డికి బాధ్యత లేదా?
- మెట్రో అనుమతుల కోసం కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేద్దామా?
- ప్రధాని మోదీ రాజీనామా చేస్తారా?

**హైదరాబాద్, జూన్ 15 (ప్రజాకలం) :** హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణం గురించి చర్చ జరిగిందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మీడియాను ఉద్దేశించి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రసంగించారు. జంట నగరాల్లో ఉంటున్న 1.34 కోట్ల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. రూ. 15 వేల కోట్లతో పూర్తికావాల్సిన మెట్రో రైలు నిర్మాణం..

తరువాయి 2వ పేజీలో...

## కాంగ్రెస్ అవినీతి వల్లనే సింగరేణి

# నష్టపోతోంది

- కార్మికులకు ఓ రూలు.., అధికారులకు మరో రూలా..?
- మంచిర్యాల ఎమ్మెల్యే గుండాగిరి బంద్ చెయ్యాలే...
- టీఆర్ఎస్ చీఫ్ కవిత



**మంచిర్యాల టౌన్, జూన్ 15 (ప్రజాకలం):** కాంగ్రెస్ అవినీతి వల్లనే సింగరేణి నష్టపోతుందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమ వారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడారు. మంచిర్యాల నుంచే బొగ్గుబాయి యాత్ర ప్రారంభించుకోవటం ఆనందంగా ఉందని, తెలంగాణలో మేము ఒక ప్రాంతీయ పార్టీగా తెలంగాణ రక్షణ సేనను ప్రారంభించామన్నారు. పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు రైతులు, సింగరేణి కార్మికులు ఇలా ఎన్నో అంశాలపై మాట్లాడుతున్నామని, పోరాడుతున్నామన్నారు. సింగరేణిలో చాలా మంది కార్మికులను తగ్గించే కుట్ర చేస్తున్నారని, అందులో భాగంగానే ఓపెన్ కాస్ట్ అంటూ కార్మికులను తగ్గించే ప్రయత్నం చేస్తుందని, భూగర్భ గనులు ప్రారంభించడం ద్వారా ఎక్కువ మైనింగ్ చేయవచ్చునని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించవచ్చన్నారు. డిప్యూటీ సీఎం భట్టి అంతా తన కనుసన్నల్లోనే జరగాలనే ప్రయత్నం చేస్తున్నారని, కార్మికుల హక్కులను హరిస్తూ వారిపై శాడిజం చూపిస్తున్నారని, కార్మికులతో వెట్టి చాకిరి చేయించటం సరికాదని, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.

**కార్మికులకు ఓ రూలు.. అధికారులకు మరో రూలా..!**

సింగరేణిలో ఇంకా కార్మికులను వేదింపులకు గురి చేస్తున్నారని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. విధులకు కొంచెం ఆలస్యమైనా అటెండెన్స్ వేయమంటూ వేదిస్తున్నారని, కార్మికులకు కనీసం సౌకర్యాలు కూడా కల్పించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...



## ఓట్ చోరీ, సీట్ చోరీ చేసేది

# కాంగ్రెస్సే..

### రామచందర్‌రావు

### కాంగ్రెస్ ఎప్పుడు గెలిచినా.. బోగస్ ఓట్లతోనే

### సీట్ చోరీ చేసి నెహ్రూ, ఇందిర ప్రధానులయ్యారు

**హైదరాబాద్, జూన్ 15 (ప్రజాకలం) :** నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో SIR ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ఖండించారు. సీఈసీ విషయంలో కాంగ్రెస్ ఆరోపణలు సరికావని ఎన్. రామచందర్ రావు ఆరోపించారు. సీఈసీలకు గతంలో కాంగ్రెస్ పార్టీ పద్మ పురస్కారాలు

తరువాయి 2వ పేజీలో...

## మూసేసిన కల్వర్టులు..

# మునిగిపోతున్న పంటలు



### వరద ప్రవాహాన్ని అడ్డుకుంటున్న ఆక్రమణలు

- ఏళ్లుగా నష్టపోతున్న దిగువ రైతులు
- వర్షాకాలం సమీపిస్తున్న వేళ మత్తు వదలని అధికారులు
- సర్పంచులైన స్పందించేనా??
- ఈసారి కూడా పంటలు మునకేనా ??

2



## తెలంగాణ ఏర్పాటును ఏనాడూ జనసేన

# వ్యతిరేకించలేదు

### ఏపీని విభజించిన తీరుపై మాత్రమే ఆవేదన

### కాంగ్రెస్ విభజన తీరు.. అసంతృప్తి, అశాంతి

### కాంగ్రెస్ ధోరణి మారలేదు

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జనసేన పార్టీ ఏనాడు అడ్డు చెప్పలేదని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం భట్టి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఢిల్లీ వేదికగా జనసేన పార్టీ తలపెట్టిన సేన ప్రస్థానం, జాతీయ సమైక్యత కోసం కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.... ఏపీని విభజించిన తీరుపై మాత్రమే ఆవేదన వెలిబుచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ విభజన తీరు.. అసంతృప్తి, అశాంతిని సృష్టించిందని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## ఎగుమతి రకాల సాగుపై రైతులకు

# విస్తృత అవగాహన కల్పించాలి

### కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచన

- ఆ 8 రకాల వంగడాలతోనే రైతులకు లాభాలు.. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి ఫుల్ డిమాండ్
- మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం
- ప్రజాభవన్ లో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం
- సమావేశానికి హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జూన్ 15 (ప్రజాకలం) :** దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లోనూ అద్భుతమైన డిమాండ్ ఉన్న 8 రకాల మేలురకం వరి సాగుపై రైతులకు పెద్ద ఎత్తున విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సూచించారు.

తరువాయి 2వ పేజీలో...



## జర్నలిస్టుల సంక్షేమమే

# ఐజేయు ధ్యేయం

### యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ

- టియుడబ్ల్యూజే ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్15 (ప్రజా కలం) :టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించామని టీ యు డబ్ల్యూ జే ఐజేయు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు.సోమవారం రోజున మెట్ పల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించిన సందర్భంగా అధ్యక కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా ఐజేయు సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీశ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్,రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేశ్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




# పీఓకేలో పాక్ దురాగతం

న్యూఢిల్లీ, జూన్ 15 : పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో సామాన్య పౌరులపై అక్కడి భద్రతా దళాలు సాగిస్తున్న అణచివేతకు, మానవ హక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా అంతర్జాతీయంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. బ్రిటన్‌లో నివసిస్తున్న వేలాది మంది కాశ్మీరీయులు ఆదివారం లండన్‌లోని బ్రిటీష్ పార్లమెంట్ వెలుపల భారీ ఎత్తున పాకిస్తాన్ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టారు. పీఓకే లో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న ప్రజలపై పాక్ రేంజర్లు, భద్రతా సంస్థలు జరిపిన కాల్పులు, హింసాత్మక చర్యలను ప్రదర్శకులు తీవ్రంగా ఖండించారు. ఉద్రిక్తతలకు ప్రధాన కారణం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని రావాలాకోట్ ఈద్గా

తరువాయి 2వ పేజీలో...

## 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా

# భారీ వర్షాలు

### వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరం

### విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,జూన్ 15 :వర్షాకాలం నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు ఎదురుకాకుండా ముందస్తుగానే అన్ని అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించడం కంటే, వాటి ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి నివారణ చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్



# తెలంగాణపై కేంద్రం తీవ్రమైన వివక్ష..

మొదటి పేజీ తరువాయి...

రూ. 23 వేల కోట్లకు పెరిగిందని చెప్పారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని రేవంత్ ఆరోపిపంచారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందుగా ఉన్నాయని తెలిపారు. సెకండ్ ఫేజ్ లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చామన్నారు. ప్రతి ఏడాది రూ. 4 వేల కోట్ల నష్టం వస్తుందని ఎల్ అండ్ టీ చెప్పిందని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఒప్పుకోవడం లేదని తెలిపారు. రూ. 30 వేల కోట్ల ఎల్ అండ్ టీ ఆస్తులను రూ. 15 వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఒక కిలో మీటర్ కు రూ.350 కోట్లు ఖర్చు అవుతుందని లెక్క చెప్పారు. ఎల్ అండ్ టీకి రూ. 13,600 కోట్ల అప్పు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. తక్కువ వడ్డీకి రుణాలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. గతంలో కేసీఆర్ కు .. రూ. లక్షా 52 వేల కోట్లు అప్పుగా ఇచ్చారని వెల్లడించారు. గతంలో కేసీఆర్ కు ఆర్ఈసీ రూ. 1.61 లక్షల కోట్లు, ఎలాంటి గ్యారెంటీ లేకుండా రూ. 3.15 లక్షల కోట్లు అప్పుగా ఇచ్చారన్నారు.రేవంత్ రెడ్డికి తేలికగా పనిచేస్తే తెలంగాణలో బీజేపీకి ఇబ్బందులు వస్తాయని కిషన్ రెడ్డి.. ఖట్టర్, అశ్వినీకి చెప్పారు. గతంలో కిషన్ రెడ్డిని కేసీఆర్ ఏమని తిట్టారో ప్రజలందరికీ తెలుసు అని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ హామీ ఇచ్చినా కూడా.. లోన్ డబ్బు ట్రాన్స్ ఫర్ కాలేదన్నారు. ఐఆర్ఎఫ్ సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ లో ఉన్న కిషన్ రెడ్డికి బాధ్యత లేదా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కిషన్ రెడ్డి, కేసీఆర్, కేటీఆర్ కలిసి మెట్రో ఫేజ్-2ను అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి కేసీఆర్ సహకరించినందుకు కిషన్ రెడ్డికి గురుదక్షిన చెల్లిస్తున్నారని సూచించారు.మెట్రో కొనుగోలు కోసం ఐఆర్ ఎఫ్ సీ నుంచి రూ. 13,600 కోట్ల రుణం మంజూరైంది.. రూ. 13,600 కోట్లకు 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించామని తెలిపారు. ఐఆర్ఎఫ్ సీ లోన్ డబ్బులను కిషన్ రెడ్డి విడుదల చేయించాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. లోన్ మంజూరు చేయకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని సీఎం ఆరోపించారు. మెట్రో బదిలీని చాలా కష్టపడి ఒక కొలిక్కి తీసుకు వచ్చామన్న రేవంత్ రెడ్డి ప్రజలు ప్రజారవాణా వ్యవస్థను ఎక్కువగా వాడుకోవాలని మోదీ పిలుపునిచ్చారని తెలిపారు. మరి మెట్రో విస్తరణకు మాత్రం కేంద్రం ఎందుకు సహకరించట్లేదని ప్రశ్నించారు. ఇటీవల అహ్మదాబాద్, విశాఖ మెట్రోకు అనుమతి ఇచ్చి హైదరాబాద్ కు ఆపారని మండిపడ్డారు. తెలంగాణపై కేంద్రం తీవ్రమైన వివక్ష కొనసాగిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.మెట్రో అనుమతుల కోసం కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేద్దామా?, కిషన్ రెడ్డి వెనుక ఎవరున్నారో తాను నేరుగా చెప్పట్లేదని రేవంత్ తెలిపారు. కిషన్ రెడ్డి కేబినెట్ మంత్రి కాబట్టి ఆయనకే ఎక్కువ బాధ్యత ఉందన్నారు. బీజేపీ ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ప్రధాని మోదీ రాజీనామా చేస్తారా? ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఓట్ చోరీ, సీట్ చోరీ చేసేది కాంగ్రెస్సే..

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చిందని పేర్కొన్నారు. రిటైర్డ్ సీఈసీలకు ఎన్డీయే ప్రభుత్వం ఎలాంటి పదవులు ఇవ్వలేదని చెప్పారు.
ఎస్ఐఆర్ ప్రక్రియ గతంలో 12 సార్లు జరిగిందని వెల్లడించారు. కాంగ్రెస్ ఎప్పుడు గెలిచినా.. బోగస్ ఓట్లతోనే గెలిచిందని ఆరోపించారు. ఎస్ఐఆర్ లో ప్రతిపార్టీ బీఎల్ఏ-2 నియమించుకుంటుందని రామచందర్ రావు పేర్కొన్నారు. అభ్యంతరాలుంటే ఆయా పార్టీల బీఎల్ఏ2లు వెంటనే చెప్తారని వివరించారు. ఎస్ఐఆర్ లో దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్లను మాత్రమే తొలగిస్తారని రామచందర్ రావు వెల్లడించారు. ఎస్ఐఆర్ తో బీజేపీకి, కేంద్రానికి ఎలాంటి సంబంధం లేదని వివరించారు. ఎస్ఐఆర్, మీనాక్షి నటరాజన్ వివాదంపై టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ వల్ల ఓట్లు తొలగిస్తే కేరళంలో యూడీఎఫ్ ఎలా గెలిచింది? అని ప్రశ్నించారు. తెలంగాణలో పాక్, బంగ్లాదేశ్ వారికి ఓట్లు ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓట్ చోరీ, సీట్ చోరీ చేసేది కాంగ్రెస్సేనని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. సీట్ చోరీ చేసి నెహ్రూ, ఇందిర ప్రధాన మంత్రులయ్యారని ఆరోపించారు. పౌరసత్వం రాకముందే సోనియా గాంధీ ఓటు వేశారని వెల్లడించారు.

# పీఓకేలో పాక్ దురాగతం

మొదటి పేజీ తరువాయి...

మైదానంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ప్రజలపై పాకిస్తాన్ భద్రతా దళాలు జరిపిన ప్రత్యక్ష కాల్పులే. ఈ దారుణ ఘటనలో ఇద్దరు పౌరులు అక్కడికక్కడే మరణించగా, డజనుకు పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సమాచారం యూకే లోని కాశ్మీరీ కమ్యూనిటీని తీవ్రగ్భ్రాంతికి గురి చేసింది. దీనితో అకృత్యాలకు పాల్పడుతున్న పాక్ ఆర్మీ, రేంజర్ల జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తూ బ్రిటీష్ కాశ్మీరీలు రోడ్లపైకి వచ్చారు.

**అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి**

ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని పార్లమెంట్ వెలుపల గుమిగూడిన నిరసనకారులు పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. పీఓజేకే లో దశాబ్దాలుగా సాగుతున్న అణచివేత, వనరుల దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ ఇప్పుడు పరాకాష్టకు చేరాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సమాజం, ఐక్యరాజ్యసమితి , మరియు గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్లు తక్షణమే స్పందించి, అక్కడ జరుగుతున్న దాడులపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. పీఓకే లో గత కొంతకాలంగా పిండి, విద్యుత్ ధరల పెరుగుదల, అన్యాయమైన పన్నులకు వ్యతిరేకంగా అవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. తమ ప్రాంతంలో ఉత్పత్తయ్యే విద్యుత్‌ను పాకిస్తాన్ వాడుకుంటూ, తమకే భారీ బిల్లులు వేయడంపై అక్కడి ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఈ శాంతియుత ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఏకంగా పారామిలిటరీ బలగాలను రంగంలోకి దించి రక్తపాతం సృష్టిస్తోంది.లండన్ నడిబొడ్డున జరిగిన ఈ భారీ నిరసన ప్రదర్శన పాకిస్తాన్ అంతర్గత అణచివేత విధానాలను ప్రపంచం ముందు మరోసారి నగ్నంగా నిలబెట్టింది. బ్రిటీష్ కాశ్మీరీలు చేపట్టిన ఈ ఉద్యమం రాబోయే రోజుల్లో అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్‌ను మరింత డిఫెన్స్‌లో పడేసే అవకాశం ఉంది. సొంత ప్రజలపైనే తుపాకులు గురిపెడుతున్న పాక్ పాలకులు, ఇప్పటికైనా అంతర్జాతీయ ఒత్తిడికి తలొగ్గి పీఓకే లో శాంతిభద్రతలను పునరుద్ధరిస్తారా లేదా అనేది చూడాలి.

# కాంగ్రెస్ అవినీతి వల్లనే సింగరేణి నష్టపోతోంది

మొదటి పేజీ తరువాయి...

విధుల్లో కూడా కార్మికులకు ఒకలా, ఆఫీసర్లకు మరోలా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. సింగరేణిలో ప్రతి శనివారం ఉద్యోగాల జాతర జరగాలి కానీ ఇక్కడ ఎంత మంది సస్పెండ్ చేద్దామా అని లెక్కలు వేస్తున్నారని, ప్రభుత్వ అలసత్వం కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని, సింగరేణికి ఇవ్వాల్సిన బకాయిలు అన్ని ఇచ్చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని దుయ్యబట్టారు. సింగరేణి కార్మికులకు సరైన వసతులు కల్పిస్తే బంగారం పండిస్తారని, ప్రతి గనిలో ఈ పరిస్థితిని మేము గమనించామని, కార్మికులకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్నారు.

**లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్మనాలు చేయాలి**

కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం వాటికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత అన్నారు. గతంలో సింగరేణిలో వచ్చే పోస్టులను జీఎం ఇచ్చే వారని, ఇప్పుడు వాటిని సీఎం ఇస్తున్నాడని, జీఎం చేసే పనులను సీఎం, క్లర్క్ చేసే పనులకు డిప్యూటీ సీఎం చేస్తున్నారని హెద్దేవా చేశారు.
కార్మికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతూ సంస్థను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్నారని తెలిపారు. న్యాయం చేయగలిగే పరిస్థితుల్లో ఉండి ప్రతిపక్షాల మాదిరిగా కార్మికుల దగ్గరకు వస్తున్నారని విమర్శించారు.
సింగరేణి హక్కులను కాపాడేది హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. ఈ గడ్డ మీది నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయం చేస్తుందని, ఈ ప్రాంత ప్రజల ప్రేమను పొంది అన్ని చోట్ల టీఆర్ఎస్ జెండా ఎగురేస్తామన్నారు.

**తెలంగాణ మినరల్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి...**

గుజరాత్ రాష్ట్రంలో గుజరాత్ మినరల్స్ కార్పొరేషన్ ఉన్నట్లు తెలంగాణలో సైతం తెలంగాణ మినరల్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా మైనింగ్, మినరల్స్ అన్ని నడిపించాలని టీఆర్ఎస్ చీఫ్ కవిత అన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే గుజరాత్ లో మాదిరిగా తెలంగాణలో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. సింగరేణిలో మైన్ డెవలప్ మెంట్ విధానం తెస్తే అండర్ గ్రౌండ్ మైనింగ్ కూడా చేసుకోవచ్చునని అన్నారు. సింగరేణి విషయంలో నిజాం రాజు చాలా గొప్ప పని చేశారని, తెలంగాణలో గోదావరి పరివాహకంలో ఉన్న బొగ్గు అంతా కూడా సింగరేణికే రాసిచ్చారని, కానీ కాంగ్రెస్ చేసిన స్కాం కారణంగా మనకు నష్టం వచ్చిందన్నారు.
ఆ బొగ్గు కుంభకోణాన్ని సాకుగా చూపి బీజేపీ అధికారంలోకి వచ్చాక 250 బ్లాక్స్ ను జాతీయం చేసిందన్నారు. సత్తుపల్లిలో కోల్ మైన్స్ పోతే సింగరేణి కూడా నష్టపోవాల్సి ఉంటుందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ భూమి పుత్రుడే అయితే మన తెలంగాణకు ఎక్కువ బ్లాక్ లు వచ్చేలా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఐటీ తీసేయాలని కోరితే బీజేపీ అధికారంలోకి వచ్చాక తీసేస్తామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, అసలు తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావటం కల్ల అని హెద్దేవా చేశారు.

# 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి...

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు రెవెన్యూ, విపత్తుల నిర్వహణ యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంచాలని మంత్రి సూచించారు.
రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తూ రాబోయే 3 నుంచి 4 రోజుల్లో తెలంగాణ అంతటా విస్తరించే అవకాశం ఉందని, ముఖ్యంగా ఈ నెల 19వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు ఊపందుకుని వారం రోజులపాటు కొనసాగవచ్చని వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం మంత్రి గారు రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అప్రమత్తం చేస్తూ అధికారులతో సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. నైరుతి రుతుపవనాలు ఈ నెల 8న దక్షిణ తెలంగాణలోకి ప్రవేశించి జోగులాంబ గద్వాల జిల్లాను ఆవరించగా, ప్రస్తుతం హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా ఉత్తర సరిహద్దు కొనసాగుతోందన్నారు. జూన్ 14 నాటికి దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాలు, మధ్య తెలంగాణలోని చాలా జిల్లాలను రుతుపవనాలు తాకాయని తెలిపారు.రాష్ట్రంలో జూన్ 1 నుంచి ఇప్పటివరకు 49.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా, సాధారణ వర్షపాతం 54.9 మిల్లీమీటర్లతో పోలిస్తే సుమారు 10 శాతం లోటు ఉందని పేర్కొన్నారు.
వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బందితో నిరంతరం సమన్వయం కొనసాగించాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షాల తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అన్ని జిల్లాల అధికారులు నిరంతర అప్రమత్తతతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఏర్పాటును ఏనాడూ జనసేన వ్యతిరేకించలేదు

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రాన్ని విభజించిన నాటి నుంచి ఇవాళ్టికి కాంగ్రెస్ ధోరణి మారలేదని ఆరోపించారు. తెలంగాణలో జనసేన సభకు అనుమతివ్వకుండా అడ్డుకున్న పరిస్థితి, ఢిల్లీ మెడలు వంచుతాం.. తడాఖా చూపిస్తామని చాలామంది పెద్దమాటలు చెబుతున్నారని సూచించారు.వాస్తవానికి అలాంటి నేతలు ఢిల్లీకి రాగానే వెనక్కి తగ్గుతారని పవన్ కళ్యాణ్ ఎద్దేవా చేశారు.

**కాక్రోచ్ పార్టీని చూస్తే.. చలిచీమల పద్యం గుర్తుకువస్తుంది: పవన్**

చాలా సార్లు మనకుమనం తక్కువగా అంచనా వేసుకుంటామన్న పవన్ కళ్యాణ్ ప్రతి వ్యక్తి కూడా సమాజంలో మార్పు తేవొచ్చని సూచించారు. ఈ మధ్య కాక్రోజ్ పార్టీ ఎలా పుట్టుకొచ్చిందో చూస్తున్నామన్నారు. కాక్రోచ్ పార్టీని చూస్తే... చలిచీమల పద్యం గుర్తుకువచ్చిందని పవన్ కళ్యాన్ తెలిపారు. చలి చీమలు కూడా బలమైన పామును చంపేస్తాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ వివరించారు. ఢిల్లీలోనే సమావేశం పెట్టడానికి కారణం ఢిల్లీ చరిత్ర గొప్పతనమని పేర్కొన్నారు. జనసేన పార్టీ దేశ భక్తికి ఎంత విలువ ఇస్తుందన్నది చెప్పాలన్నదే ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

## ఎగుమతి రకాల సాగుపై రైతులకు

# విస్తృత అవగాహన కల్పించాలి

మొదటి పేజీ తరువాయి...

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజా భవన్‌లో సోమవారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శ్రీ డి. శ్రీధర్ బాబు, శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావులు హాజరయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పై కేబినెట్ సబ్ కమిటి చాలా లోతుగా సమీక్ష చేసింది. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, శాస్త్రవేత్తలు పాల్గొని పలు కీలక ప్రతిపాదనలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు లాభాదాయకం, ఎగుమతులకు అనుకూలమైన BPT 5204, తెలంగాణ సోనా (RNR 15048), KNM-1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ, WGL 962, WGL 44, JGL 1798 ఈ 8 రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక 8 రకాల వంగడాలను సాగు చేయడం వల్ల రైతులకు మార్కెట్లో తిరుగులేని డిమాండ్ లభిస్తుందని అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వివరించారు.
మార్కెట్లో ఈ బియ్యానికి ఉన్న విపరీతమైన క్రేజ్ దృష్ట్యా, ప్రభుత్వ మద్దతు ధర కంటే చాలా ఎక్కువ ధర పలికే అవకాశం ఉంది. "తెలంగాణ నుంచి విదేశాలకు ఎగుమతి చేయడానికి ఇవి అత్యంత అనుకూలమైనవి. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలో ఈ బియ్యానికి విపరీతమైన ఆదరణ ఉంది. దీనివల్ల ఇది రైతులకు అత్యంత లాభదాయకమైన పంటగా మారనుంది. ఈ మేలు రకం పంటలను సాగు చేయడానికి మార్కెట్లో విత్తనాల కొరత అస్సలు లేదని, కాబట్టి సాగును విస్తృతం చేయడం సులువని" శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. రైతుల ఆదాయం గణనీయంగా పెరగాలన్నా, అంతర్జాతీయ మార్కెట్ ధరల్లో వచ్చే ఒడిదొడుకుల (రిస్క్) నుండి రైతులకు పూర్తి రక్షణ లభించాలన్నా ఈ 8 రకాల వంగడాల సాగు ఒక్కటే మార్గం. ప్రభుత్వం ఈ వంగడాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, గ్రామ గ్రామాన రైతులను చైతన్యపరచడానికి ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. రాబోయే సీజన్లలో ఈ రకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా అటు రైతులకు అదనపు ఆదాయం, ఇటు మార్కెట్ రంగానికి పూర్తి ప్రయోజనం చేకూరుతుందని, వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత లాభదాయకమైన దిశగా అడుగులు వేస్తుందని వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్లు సైతం కేబినెట్ సబ్ కమిటీకి నివేదించారు.
రాష్ట్రంలో సాగు చేస్తున్న అన్ని రకాల సన్న బియ్యానికి మార్కెట్లో ఆదరణ లభించడం లేదని సివిల్ సప్లై అధికారులు మంత్రులకు వివరించారు.
కొన్ని రకాల వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నప్పుడు బియ్యం ఎక్కువగా విరిగిపోతుండటం (బ్రోకెన్ రైస్), అలాగే వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా అవి లేకపోవడంతో మిల్లర్లు, వ్యాపారులు వాటిని కొనుగోలు చేయడానికి ఇష్టపడటం లేదని, వినియోగదారులు, మిల్లర్లు మరియు వ్యాపారులకు ఇష్టమైన.. అలాగే అంతర్జాతీయంగా ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాలను మాత్రమే ఇకపై ప్రోత్సహించాలని, డిమాండ్ లేని రకాల సాగును క్రమంగా తగ్గించడం మంచిదని అభిప్రాయపడ్డారు.
ఈ విధానం వల్ల మిల్లర్లే నేరుగా రైతుల వద్దకు వచ్చి మంచి ధరలకు వరిని కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని, తద్వారా రైతులకు లాభం చేకూరడమే కాకుండా, ప్రజలకు కూడా ఇష్టమైన నాణ్యమైన బియ్యం అందుబాటు ధరల్లో లభిస్తాయని అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగానే రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని కేబినెట్ సబ్ కమిటికి అధికారులు నివేదించారు. భవిష్యత్తులో రైతులకు నష్టాలు రాకుండా ఉండేందుకు పూర్తిగా మార్కెట్ డిమాండ్ ఆధారిత పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులు మంత్రులకు వివరించారు.
ఈ సమావేశంలో రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, సీడ్ కార్పోరేషన్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శ్రీ సురేందర్ మోహన్, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపీ, మార్క్ఫెడ్ ఎం.డి రాహుల్ రాజ్, సివిల్ సప్లై కమిషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మూసేసిన కల్వర్టులు..

# మునిగిపోతున్న పంటలు

**- వరద ప్రవాహాన్ని అడ్డుకుంటున్న ఆక్రమణలు - ఏళ్లుగా నష్టపోతున్న దిగువ రైతులు**

**- వర్షాకాలం సమీపిస్తున్న వేళ మత్తు వదలని అధికారులు**

**- సర్పంచులైన స్పందించేనా?? ఈసారి కూడా పంటలు మునకేనా ??**




జూన్ 15 ఐనవోలు :( ప్రజా కలం ప్రతినిధి)

హనుమకొండ జిల్లా అయినవోలు మండలం వంటిమామిడిపల్లి – మండల కేంద్రం అయినవోలు గ్రామాల మధ్య వెంకటాపురం రోడ్డుకు ఉన్న వరద నీటి ప్రవాహ మార్గాలు, కాలువలు ఆక్రమణలకు గురికావడంతో దిగువ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ఉన్న కల్వర్టులను మూసివేయడం, వరద నీటి సహజ ప్రవాహాన్ని అడ్డుకోవడం వల్ల ప్రతి వర్షాకాలంలో కొన్ని ఎకరాల పంటలు నీట మునిగి రైతులు భారీ నష్టాలు చవిచూస్తున్నారు.
ఎగువ ప్రాంతాల్లోని కొందరు రైతులు వరద నీటి ప్రవాహ కాల్వలను ఆక్రమించి సాగు చేస్తున్నారని, దీంతో నీరు సక్రమంగా వెళ్లక దిగువ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములు చెరువులను తలపిస్తున్నాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖలు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టేస్తూ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.
"ఇది మా పరిధిలోకి రాదు" అంటూ అధికారులు తప్పించుకోవడంతో సమస్య సంవత్సరాలుగా అలాగే కొనసాగుతోందని రైతులు వాపోతున్నారు. రోడ్డుపై ఉన్న కల్వర్టులు, వరద నీటి కాల్వలను అడ్డుకుంటే వాటిని తొలగించే బాధ్యత ఎవరిది..? అని ప్రశ్నిస్తున్నారు. గ్రామ సభల్లో ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో బాధిత రైతులు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి వినతిపత్రం సమర్పించారు. వరద నీటి ప్రవాహ మార్గాలను గుర్తించి ఆక్రమణలు తొలగించాలని, మూసివేసిన కల్వర్టులను పునరుద్ధరించాలని, కాలువలను శుభ్రపరిచి నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించాలని కోరుతున్నారు.
ఆదర్శ గ్రామంగా పేరుగాంచిన ఇరు గ్రామాల సర్పంచ్ లు వంటిమామిడిపల్లి – అయినవోలు మధ్య నెలకొన్న ఈ సమస్యను జిల్లా యంత్రాంగం సహాయం తో వెంటనే పరిష్కరించి రైతులను ఆదుకోవాలని స్థానిక రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. "కాలువలు పునరుద్ధరిస్తేనే మా పంటలు, మా భవిష్యత్తు కాపాడబడుతుంది" అని రైతులు అంటున్నారు.



Officer Copy

GOVERNMENT OF TELANGANA

Hanumakonda District Prajavani Acknowledgment

| | | | |
|---|---|---|---|
| Grievance ID: | DHNKU15062600154 | Grievance Date: | 15-JUN-2026 |
| Citizen Name: | S VIJAY BHASAKAR | Mobile No.: | 9948534153 |
| Gist of Grievance: | వర్షపు వరద నీరు ప్రవాహం గురించి | | |

Your Grievance has been forwarded to the Hanumakonda Dist. Panchayat Office - Hanumakonda for resolution. Kindly note the Grievance ID for further reference.

This is a system-generated receipt. No signature required

## ప్రైవేట్ విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 15 (ప్రజా కలం) అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని యువ మోర్చా నాయకులు



సోమవారం నాడు మెట్ పల్లి ఆర్డీవో కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వపరమైన కనీస వసతులు లేకుండా నడుపుతూన్నరాని విద్యా సంస్థలు కార్పోరేట్ స్థాయి ఫీజులను వసూలు చేస్తూ పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు.వారి వ్యాపార నిమిత్తం సంస్థలలో లేదా దగ్గరలో ఒక స్టాల్ ఏర్పాటు చేసి పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్ట్, షూస్ అని అధిక ధరలకు విక్రయిస్తూ అధిక లాభాలు పొందుతూ పేద విద్యార్థులకు నష్టం చేకూరుస్తున్నారాని ఆరోపించారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలనే ప్రభుత్వ నిబంధనను ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ప్రవేట్ స్కూల్స్ యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలొ జిల్లా యువమోర్చ అధికార ప్రతినిధి బోడ్ల నరేశ్, జిల్లా కార్యదర్శి గోపినావేణి రమేశ్, నూనె క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులను పర్యవేక్షించిన చైర్మన్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 15 (ప్రజా కలం) మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పర్యవేక్షించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణ సుందరీకరణలో భాగంగా సెంటర్ లైటింగ్ స్తంభాల చుట్టూ రూఫ్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ముఖ్యంగా రాత్రి రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, డి ఈ నాగేశ్వరరావు, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పారదర్శకంగా విచారించాలి

**- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




జగిత్యాల ప్రతినిధి జూన్ 15 (ప్రజాకలం) ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఎస్పి అశోక్ కుమార్ వెల్లడించారు.

## ఉత్తమ పాత్రికేయ పురస్కార గ్రహీత బాసెట్టి హరీష్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి: కోరుట్ల ప్రతినిధి జూన్ 15 (ప్రజా కలం)

ఇటీవల శ్రీకాళహస్తిలో తెలుగు జాతీయ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ పాత్రికేయ పురస్కారం అందుకున్న పాత్రికేయుడు బాసెట్టి హరీష్‌ను యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పెంట ప్రణయ్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు షేర్ భరత్, ఫిషర్‌మెన్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్, గడప విమల్, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ తదితరులు హరీష్‌కు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో బాసెట్టి హరీష్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన చూపుతున్న నిబద్ధత ఆదర్శనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## అంగన్వాడీ కేంద్రాలలో "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమం



గొల్లపల్లి జూన్ 15 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం లక్ష్మీపూర్, దమ్మన్నపేట గ్రామ పంచాయతీల పరిధిలోనీ అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ర్యాలీ, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకి, అవగాహన కలిగిస్తూ 3, 4, సంవత్సరాలు నిండిన పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీలోనీ పిల్లలకు ఆటపాటలు , అక్షర సంఖ్యలు,రంగులు ,ఆకారాలతో కూడిన విద్య అందిస్తామని ఉచిత విద్యా సంబంధించిన పుస్తకాలు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, కాసరపు భవాని అరవింద్,కాసం రాజశేఖర్, ముదాం గౌతమి , సూపర్వైజర్ జానకి, స్కూల్ హెచ్ ఎం రమేష్, స్వాతి అంగన్వాడి టీచర్లు, వి.రమాదేవి , ఎస్ రమాదేవి,సైండ్ల రజిత,తిరుమల, స్వప్న, జలజ ,ఆశావర్కర్ , లత,లక్ష్మీ ,రాధ, కార్యదర్శి నరేష్, ఏ ఎన్ ఎం బుజ్జమ్మ ,ఆయా శోభ విద్యార్థులు , తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి**

పెద్దపల్లి,జూన్15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి పెద్దపల్లి జిల్లాలో అదనపు కలెక్టర్ రెవెన్యూగా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ముత్తారం మండలం లక్కారం గ్రామ పంచాయతీకి చెందిన వీరగొని రాజేశం మచ్చ పేట గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 79 లో ఎకరం 33 గుంటల వ్యవసాయ భూమి చట్టబద్ధంగా కొనుగోలు చేయడం జరిగిందని,తన భూమిని అధికారికంగా పున సర్వే చేయించి సంబంధిత రెవెన్యూ రికార్డులలో ఉన్న తప్పులను సరిచేసి చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్స్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఓదెల గ్రామ పంచాయతీ పరిధిలో మంజూరైన ప్రీ ప్రైమరీ స్కూల్



సెంటర్ ను హై స్కూల్ ప్రాంగణంలోకి మార్పు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచి కనకిరెడ్డి సతీష్ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గోదావరిఖని కళ్యాణ్ నగర్ కు చెందిన కొత్తపల్లి సమ్మక్క తన ఇంటి వెనకాల ఉన్న కోత్వాల్ వెంకటేష్ అక్రమంగా మా ఇంటి సరిహద్దులను ఆక్రమంగా చొర పడుతున్నారని,తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోవాలని రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణం ప్రగతి నగర్ కు చెందిన కొండా రమాదేవి తమకు గృహ జ్యోతి పథకం కింద లబ్ధి చేకూర్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీఓ కు రాస్తూ అవసరాన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి-కునారం రైల్వే గేటు మూసివేత

**- రెండు రోజుల పాటు రాకపోకలకు అంతరాయం**

పెద్దపల్లి,జూన్ 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి-కునారం ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు సూచించారు.రైల్వే యార్డు పరిధిలో ఉన్న లెవల్ క్రాసింగ్ నెం.39 వద్ద అత్యవసర ట్రాక్ మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఒక ప్రకటన విడుదల చేశారు.జూన్ 16 ఉదయం 6 గంటల నుంచి జూన్ 17 సాయంత్రం 7 గంటల వరకు ఈ లెవల్ క్రాసింగ్ వద్ద రోడ్డు రవాణా పూర్తిగా నిలిపివేయబడుతుందని స్పష్టం చేశారు.ఈ క్రమంలో సదరు మార్గంలో రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులు,లారీలు,ఆటోలు మరియు ఇతర వాహనదారులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని రైల్వే శాఖ కోరింది. మరమ్మత్తు పనుల వల్ల ప్రజలకు మరియు వాహనదారులకు కలుగుతున్న తాత్కాలిక అసౌకర్యానికి రైల్వే శాఖ చింతిస్తూ,ఈ విషయంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పట్టణ అభివృద్ధికి కొత్త బాట

**- రూ.80 కోట్లతో పెద్దపల్లిలో బైపాస్ రోడ్డు నిర్మాణం**

**- ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో బైపాస్ రోడ్డు నిర్మాణం ఒక చారిత్రాత్మక నిర్ణయం.దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ కలను నెరవేర్చి,ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు.పట్టణ ప్రజల దశాబ్దాల కల సాకారం చేసే దిశగా ట్రాఫిక్ రద్దీకి చెక్ పెట్టేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన ఆర్అండ్‌బీ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో ఈ బైపాస్ రోడ్డు ఒక మైలురాయిగా నిలుస్తుందని,ఈ ప్రాజెక్టు ద్వారా భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా దారి మళ్లించడం వల్ల ప్రమాదాలు తగ్గడమే కాకుండా ట్రాఫిక్ రద్దీ నుండి ప్రజలకు శాశ్వత విముక్తి లభిస్తుందని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.80 కోట్ల నిధులను మంజూరు చేయించామని, పనులను ఏడాదిన్నర కాలంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు.భూసేకరణ ప్రక్రియ వేగవంతమైందని త్వరలోనే నోటీసులు జారీ చేస్తామని అధికారులు వెల్లడించగా,ఈ విషయంలో స్థానిక రైతులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.గత పాలకుల నిర్లక్ష్యంతో మూలనపడిన ఈ ప్రాజెక్టును తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో బొద్దుల గంగయ్య,
మున్సిపల్ చైర్మన్ నూగిల్ల,మునిసిపల్ మిషనర్ ఆకుల వెంకటేష్,ఆర్అండ్‌బీ అధికారులు,కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీశ్, అవ్రేష్‌తో పాటు మందల సత్యనారాయణరెడ్డి,ఆరె సంతోష్,కట్కూరి సుధాకర్‌రెడ్డి,అరుకుటి సంతోష్,కారింగుల రమేష్,పూదరి మహేందర్,ఓడ్నాల రమేష్,తిర్రి రాజు,పలువురు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను ఆదరించడం ప్రతి బిడ్డ ప్రాథమిక బాధ్యత

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**

పెద్దపల్లి,జూన్15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కనిపెంచి,విద్యాబుద్ధులు నేర్పించిన తల్లిదండ్రుల ను వృద్ధాప్యంలో ఆదరించడం ప్రతి బిడ్డ ప్రాథమిక బాధ్యతఅని,వారిని నిర్లక్ష్యం చేయడం చట్టరీత్యా నేరమని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల స్పష్టం చేశారు. సోమవారం ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని రెడ్డి వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వృద్ధుల హక్కులు, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పించిన చట్టాలు మరియు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయంపై అవగాహన కల్పించారు.వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పట్ల సంతానం ఎంతో ప్రేమానురాగాలతో ఉండాలని,ఒకవేళ వారి ఆలనా పాలనా చూసుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె



హెచ్చరించారు.నేడు వృద్ధాశ్రమాల సంఖ్య పెరుగుతుండటంపై ఆవేదన వ్యక్తం చేసిన ఆమె,తల్లిదండ్రులను వదిలేస్తున్న సమాజంపై ఆందోళన వ్యక్తం చేశారు.వృద్ధాశ్రమాలకు వెళ్లే దుస్థితి లేని సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాడిశెట్టి చామంతి శ్రీకాంత్,తహసీల్దార్ రాజయ్య,రూరల్ ఎస్ఐ శ్వేత,న్యాయవాది సత్యనారాయణ రెడ్డి,విశ్రాంత ఎల్ఐసి అధికారి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షను విజయవంతం చేయాలి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 15 (ప్రజా కలం)

బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు సారధ్య కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈనెల 18 న హైదరాబాదు బస్సు భవన్ వద్ద విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం గురించి జరిగే ఒకరోజు ఉపవాస దీక్షకు మెట్ పల్లి విశ్రాంతి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మెట్పల్లి డిపో సారధ్య కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలని కోరారు. 2017, 2021 సంబంధించిన బకాయిల గురించి జరగబోవు విశ్రాంత ఉద్యోగుల ఉపవాస దీక్ష గురించి సోమవారం రోజున మెట్పల్లి బస్టాండ్ ఆవరణలో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెట్పల్లి సారధ్య కమిటీ నాయకులు గట్ల రమేశ్, రేండ్ల రమేశ్, కే ఎన్ రావు, డి నారాయణ, పి రాజేశ్వర్, ఏమే మల్లి, కుర్రాళ్ళ కిషన్, ఎంఎల్ అలీ, ప్రకాష్ పాల్గొన్నారు.తమ సమస్యల సాధన కోసం ఒకరోజు జరిగే ఉపవాస దీక్షను విజయవంతం చేయాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి

**48 వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణ - లక్ష్మణ్**



జగిత్యాల ప్రతినిధి జూన్ 15 (ప్రజాకలం) ఆరేళ్ళ లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని 48వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణ – లక్ష్మణ్ కోరారు. అమ్మ మాట అంగన్వాడి బాటలో భాగంగా జగిత్యాల ప్రాజెక్టులోని అర్బన్ మూడవ సెక్టార్ పరిధిలోగల 48 వ వార్డు గంజి రోడ్ అంగన్వాడి సెంటర్లో సోమవారం అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ కొండా అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంకు పంపించడం వలన ఆటపాటలతో విద్యతో పాటు పౌష్టికాహారం ఆరోగ్య పరీక్షలు అన్నీ కూడా అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను తప్పకుండా అంగన్వాడికి పంపించాలని సూచించారు. కొత్తగా నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి తల్లులు, పిల్లలు, కిషోర్ బాలికలతో పాటు అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి, అంగన్వాడీ టీచర్లు తిరుమల దేవి, షాహిన్ సుల్తానా రిజ్వాన బేగం, శ్రీదేవి, తల్లులు పిల్లలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత ను శాలువా తో సన్మానించిన రాజ్యాధికార పార్టీ నాయకులు

ధర్మారం, జూన్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి ) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన సామాజిక నాయకులు పాత్రికేయులు సుంచు మల్లేశం ఇటీవల జాతీయ అంబెడ్కర్ అవార్డు అందుకున్న సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మేరుగు చందర్ యాదవ్



అధ్వర్యం లో ధర్మారం మండల కేంద్రం లోని గౌతమ బుద్ధ పంక్షన్ హాల్లో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపల్లి రాజన్న జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్ కార్మిక జిల్లా అధ్యక్షులు సుద్దాల రమేష్ గౌడ్, జిల్లా నాయకులు మేరుగు సతీష్ గౌడ్, ధర్మారం మండల అధ్యక్షులు కాల్వ రమేష్, ఉపాధ్యక్షుడు నిర్భట్ల నరేష్ బాబు, సంకరి తిరుపతి, యూత్ మండల అధ్యక్షులు అనిల్ పాల్గొన్నారు.

## ప్రాధాన్యత అవసరాలకు నిధుల మంజూరికి కృషి

**- వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 17 (ప్రజా కలం) ప్రాధాన్యత అవసరాలకు నిధుల మంజూరికి కృషి చేయడం జరుగుతుందని వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని శివాజీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చేర్మెన్. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు దృష్టి కి తీసుకరాగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిధులు మంజూరు చేయించగా, పని పూర్తి అవ్వడంతో సోమవారం మెట్ పల్లి మున్సిపల్ చేర్మెన్, వైస్ చేర్మెన్ లు, మండల యం ఈ ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో పదిలో అధిక మార్కులు వచ్చిన విద్యార్థులను జువ్వాడి నర్సింగ రావు సన్మానం చేశారు. అనంతరం రాష్ట్ర అథ్లెటిక్స్ లో గెలపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. అథ్లెటిక్స్ లో గెలిచిన ఒక విద్యార్థినికి కంటి చూపు సైట్ ఉండి ఇబ్బంది పడుతున్న అని జువ్వాడి నర్సింగ్ రావు కు తెలపగ విద్యార్థిని కంటి వైద్యశి హైదరాబాద్ లో నేను చేపిస్తానని తెలుపగా విద్యార్థి భావోద్వేగానికి గురైంది. హైదరాబాద్ కి విద్యార్థిని వారి తల్లిదండ్రులను తీసుకొని రావాలిని మున్సిపల్ వైస్ చేర్మెన్ తీసుకొనిరావాలని కోరారు.పాఠశాల అభివృద్ధి కోసం నేను అన్ని విధాలాగా సహకారం అందిస్తానని నర్సింగరావు అన్నారు.

ప్రజా కలం
మంగళవారం, జూన్ 16, 2026

# దిగొస్తున్న బంగారం ధరలు

బంగారం ధరలు పతనమన్న వార్త మధ్యతరగతి ఇళ్లల్లో కనిపిస్తోంది. ముఖ్యంగా మహిళల మొహాల్లో వెయ్యి వాట్ల బల్బు వెలిగినంత హ్యాపీనెస్ జిగేల్‌మంటోంది. మగవారికి జీతం పెరిగినప్పుడు వచ్చే సంతోషం ఒకెత్తయితే..మహిళలకు బంగారం ధర తగ్గినప్పుడు వచ్చే ఆనందం ఇంకో ఎత్తు. ఎందుకంటే, మధ్యతరగతి మహిళల దృష్టిలో బంగారం అనేది కేవలం ఒక నగ కాదు..అది వారి కష్టార్జితం, దాచుకున్న రహస్య పొదుపు, ఆపదలో ఆదుకునే ఒక నమ్మకం. నెలనెలా దాచుకున్న చిట్టీ డబ్బులు తీసి ఓ చిన్న ముక్కుపుడకో, ఉంగరమో కొనడం ఆడవాళ్లు ఆర్థికభద్రతగా భావిస్తారు. బంగారం ధర పది రోజుల్లో ఏకంగా 10 వేల 690 రూపాయలు తగ్గింది. గురువారం 24 క్యారెట్ల తులం బంగారం లక్షా 45 వేల 640కి దిగి వచ్చింది. ఒక్కరోజులోనే 2 వేలకు పైగా తగ్గింది. కొన్ని రోజులుగా బంగారం ధరలు తీవ్రంగా ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. 2026 ప్రారంభంలో అంతర్జాతీయ మార్కెట్లో రికార్డ్ స్థాయిలో ఒక ఔన్స్ బంగారం ధర దాదాపు 5,500 నుంచి 5,600 డాలర్ల దగ్గర ఆల్‌టైమ్ హైని తాకింది. కానీ, గడిచిన కొన్ని వారాల్లోనే అది ఏకంగా 4,200 డాలర్ల స్థాయికి పడిపోయింది. అంటే దాదాపు 15 నుంచి 20 శాతం వరకు క్షీణత. ఇరాన్ యుద్ధం మళ్లీ ఉద్రిక్తతలను పెంచుతోంది. ద్రవ్యోల్బణం భయపెడుతోంది.. అయినా సరే, సేఫ్ హెవెన్ గా భావించే బంగారం ధరలు ఎందుకు తగ్గుతున్నాయి.. దీని వెనుక గ్లోబల్ ఎకనామిక్ గేమ్ ఏంటన్న విశ్లేషణ సాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు 15శాతానికి పైగా తగ్గితే, ఇండియాలో కేవలం 4 నుంచి 5 శాతమే తగ్గాయి. దీనికి కారణం మన రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే బలహీనపడటం. అలాగే 2026 మేలో భారత ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని 6శాతం నుంచి 15శాతానికి పెంచడం. ఈ డ్యూటీ పెంపుతో మన దేశీయ మార్కెట్లో పూర్తి స్థాయిలో తగ్గుదల ప్రభావం కనిపించలేదు.ప్రపంచవ్యాప్తంగా బంగారం ట్రేడింగ్ అంతా అమెరికన్ డాలర్లలోనే జరుగుతుంది. డాలర్‌కు, గోల్డ్‌కు ఎప్పుడూ వ్యతిరేక సంబంధమే. ప్రస్తుతం అమెరికా ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే బలంగా ఉంది. డాలర్ బలంగా మారినప్పుడు, ఇతర కరెన్సీలు ఉపయోగించే దేశాలకు బంగారం కొనడం ఖరీదైన వ్యవహారం. దీనివల్ల అంతర్జాతీయంగా పుత్తడికి డిమాండ్ తగ్గి, ధరలు తగ్గుముఖం పడతాయి. 2026 ప్రారంభంలో, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని అందరూ భావించారు. వడ్డీ రేట్లు తగ్గితే బంగారం ధరలు పెరుగుతాయి. కానీ సీన్ రివర్స్ అయింది. అమెరికాలో ఇటీవల విడుదలైన ఉద్యోగాల గణాంకాలు చాలా బలంగా వచ్చాయి. దీనికి తోడు పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు పైపైకి ఎగబాకాయి. చమురు పెరగడంతో ద్రవ్యోల్బణం మళ్లీ పెరుగుతుందనే భయాలు మొదలయ్యాయి. ఫలితంగా, యూఎస్ ఫెడ్ తన వడ్డీ రేట్ల కోతను సెప్టెంబర్ 2026 లేదా ఆ తర్వాతకు వాయిదా వేసింది. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నంత కాలం, పెట్టుబడిదారులు బంగారాన్ని వదిలి బాండ్లపై దృష్టి పెడతారు. ఎందుకంటే బంగారం ఎలాంటి వడ్డీని ఇవ్వదు, కానీ యూఎస్ బాండ్లు ప్రస్తుతం దాదాపు 1.74శాతం రియల్ ఈల్డ్‌ను అందిస్తున్నాయి. దీంతో గోల్డ్ డిమాండ్ తగ్గి?రేట్లు డౌనయ్యాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ లేటెస్ట్ రిపోర్ట్ ప్రకారం, 2026 మొదటి క్వార్టర్‌లో సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు దాదాపు 22శాతం తగ్గాయి. బంగారం ధరలు విపరీతమైన గరిష్ట స్థాయికి చేరడంతో, బ్యాంకులు కూడా కొత్త కొనుగోళ్లను కాస్త ఆపి, ప్రాఫిట్ బుకింగ్ వైపు మొగ్గు చూపాయి. అలాగే రష్యా సెంట్రల్ బ్యాంకు కూడా భారీగా భౌతిక బంగారం అమ్మేసుకుంటోంది. ఉక్రెయిన్ నాలుగేళ్లుగా యుద్ధం చేస్తున్న రష్యా?వార్‌ను కంటిన్యూ చెయ్యడానికి అవసరమైన వనరులను సమకూర్చుకోవడానికి గోల్డ్ వదిలించుకుంటోంది. ఈ నాలుగు నెలల్లో సుమారు 30 టన్నుల గోల్డ్‌ను సెల్ చేసింది.ఫిజికల్ గోల్డ్ కు డిమాండ్ తగ్గడం కూడా రేట్ల పడిపోవడానికి మరో కారణం. భారత్, చైనా వంటి దేశాల్లో ఆభరణాల డిమాండ్ గణనీయంగా పడిపోయింది. 2025, 2026 లలో ధరలు లక్షన్నర దాటడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బంగారం కొనడం తగ్గించేశారు. పెళ్లిళ్ల సీజన్ ఉన్నప్పటికీ, లైట్ వెయిట్ జ్యువెలరీ లేదా పాత బంగారాన్ని మార్పిడి చేసుకోవడం పెరిగింది. మన దేశంలో బంగారం ధర పూర్తిగా అంతర్జాతీయ మార్కెట్ మీద మాత్రమే ఆధారపడి ఉండదు. కొన్ని లోకల్ ఫ్యాక్టర్స్ పనిచేస్తాయి. డాలర్-రూపాయి మార్పిడి రేటు అందులో ఒకటి. డాలర్ ఇండెక్స్ పెరగడం వల్ల రూపాయి విలువ దాదాపు 95 రూపాయల మార్కును దాటి వెళుతోంది. రూపాయి బలహీనపడితే మనం దిగుమతి చేసుకునే బంగారం ఖరీదవుతుంది. దిగుమతులు కూడా తగ్గుతాయి. డిజిటల్ గోల్డ్, ఇటిఎఫ్ల ట్రెండ్ బాగా పెరిగింది. భౌతిక బంగారం కంటే ఇప్పుడు యువత గోల్డ్ ఇటిఎఫ్‌లు, డిజిటల్ గోల్డ్ వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే ధరలు భారీగా పెరగడంతో మార్చి, ఏప్రిల్ నెలల్లో ఈ ఈటిఎఫ్ ఇన్‌ఫ్లో కూడా తగ్గింది. డిమాండ్ సప్లై సూత్రం ప్రకారం?డిమాండ్ డౌనయ్యింది?రేటు దిగొచ్చింది. దేశంలో విదేశీ మారక నిల్వలను కాపాడటానికి ఒక్క ఏడాది పాటు అనవసరమైన బంగారం కొనడం ఆపాలని ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను కోరారు. పశ్చిమ ఆసియా యుద్ధంతో చమురు ధరలు పెరిగాయని?ఆయిల్ కొనడానికి డాలర్లు కావాలి కాబట్టి.. బంగారం దిగుమతులు తగ్గించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ప్రకటన వచ్చిన మరుసటి రోజే కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 6శాతం నుంచి ఏకంగా 15శాతానికి పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. సుంకం పెరగడం వల్ల విదేశాల నుంచి అధికారికంగా బంగారం దిగుమతి చేసుకోవడం ఖరీదైన వ్యవహారంగా మారింది. ఇది దేశీయంగా బంగారం కొత్త కొనుగోళ్లను చాలా వరకు నియంత్రించింది. మోడీ పిలుపునిచ్చిన 10 రోజుల్లోనే దేశంలోని కొన్ని ప్రాంతాల్లో జ్యువెలరీ షాపుల్లో సేల్స్ 80శాతం పడిపోయాయి. కస్టమర్ల ఆలోచనాధోరణి కూడా కొంత మారిందని కొందరు బులియన్ మార్కెట్ నిపుణుల అభిప్రాయం. 10 మందిలో ఆరుగురు ఈ ఏడాది బంగారం కొనకూడదని ఫిక్స్ అయ్యారు.వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం.. భారతదేశంలో 2025లో డిజిటల్ గోల్డ్ కొనుగోళ్లు 69 శాతం పెరిగి 13.5 టన్నులకు చేరుకున్నాయి. ఇదే సమయంలో యూపీఐ ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోళ్ల విలువ భారీగా పెరిగింది. 2025 జనవరిలో సుమారు ఎనిమిది వందల కోట్లుగా ఉన్న లావాదేవీలు? డిసెంబరు నాటికి 21 వందల కోట్లకుపైగా చేరినట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. 2024 ఏప్రిల్‌తో పోలిస్తే 2025 ఆగస్టు నాటికి డిజిటల్ గోల్డ్ లావాదేవీల సంఖ్య 377 శాతం పెరగడం? ఈ రంగం విస్తరిస్తున్న వేగాన్ని సూచిస్తోంది. ముఖ్యంగా 20 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు కలిగినవారు ఈ పెట్టుబడి విధానాన్ని ఎక్కువగా ఎంచుకుంటున్నట్లు చెబుతున్నారు మార్కెట్ నిపుణులు. స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్ మాదిరిగానే మొబైల్ ఫోన్‌లో కొన్ని క్లిక్‌లతో బంగారం కొనుగోలు చేయగలగడంతో? పెట్టుబడులు ఈజీ అవుతున్నాయి. చిన్న మొత్తాలతో పెట్టుబడి ప్రారంభించే అవకాశం కూడా యువతను డిజిటల్ గోల్డ్ వైపు ఆకర్షిస్తోంది. సాధారణంగా భౌతిక బంగారం కొనుగోలు చేయాలంటే వేల రూపాయలు అవసరమవుతాయి. డిజిటల్ గోల్డ్‌లో ఒకటి నుంచి వంద రూపాయల చిన్న మొత్తాల నుంచే పెట్టుబడి ప్రారంభించవచ్చు. దీంతో విద్యార్థులు, యువ ఉద్యోగులు, చిన్న పెట్టుబడిదారులు కూడా డిజిటల్ బంగారంలో పెట్టుబడి పెట్టగలుగుతున్నారు. అదనంగా నెలవారీ ఆటోమేటిక్ సేవింగ్స్ విధానాల ద్వారా క్రమం తప్పకుండా బంగారం కొనుగోలు చేసే అవకాశం కూడా ఉంది. టన్నుల కొద్దీ బంగారం కొనే మన దేశంలో.. గ్రాములు కొనడానికి కూడా సామాన్యుడు వెనుకాడుతున్నాడు. షాపులు కస్టమర్లు లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వ్యాపారులు డిస్కౌంట్లు ఇస్తామన్నా జనం అడుగు ముందుకు వేయడం లేదు. శతాబ్దాలుగా వస్తున్న గోల్డ్ సెంటిమెంట్‌ను దాటి ప్రజలు ఆలోచిస్తున్నారు. బంగారం ధరలు తగ్గినా కొనుగోళ్లు పెరగడకపోవడం ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పునకు ఒక నిదర్శనం. గోల్డ్ కొనుగోళ్లు తగ్గడం అనేది కేవలం ఒక లోహం ముచ్చట కాదు.

## క్రీసెంట్ బీఎడ్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం - క్రీసెంట్ బీఎడ్ కాలేజీపై ప్రజావాణిలో ఫిర్యాదు



పెద్దపల్లి,జూన్ 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లిలో నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొనసాగుతున్న క్రీసెంట్ బీఎడ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం సదానందం మాట్లాడుతూ నిబంధనల ప్రకారం కళాశాల అనుమతి పొందిన ప్రాంగణంలోనే కొనసాగాల్సి ఉండగా,వేరే ప్రాంతానికి తరలించి,ఇటీవల పత్రికల్లో కథనాలు రావడంతో తిరిగి క్రీసెంట్ పాఠశాల ప్రాంగణానికి మార్చడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.ఎన్సిఈటి నిబంధనల ప్రకారం కళాశాలను ఒక ప్రాంగణం నుండి మరొక ప్రాంతానికి మార్చడానికి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు.కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలైన ప్రయోగశాలలు,కంప్యూటర్,సైకాలజీ,లాంగ్వేజ్,మెథడాలజీ ల్యాబ్‌లు మరియు గ్రంథాలయం అందుబాటులో లేవని,విద్యార్థులకు సరైన విద్యా వాతావరణం కల్పించడంలో కళాశాల యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు.ప్రతి సెమిస్టర్‌కు వంద రోజుల తరగతులు జరగాల్సి ఉండగా, నామమాత్రంగా కూడా తరగతులు నిర్వహించడం లేదని,నకిలీ హాజరు రికార్డులను సృష్టిస్తూ,హాజరు లేని విద్యార్థులను పరీక్షలకు అనుమతిస్తున్నారని పేర్కొన్నారు.అలాగే టీచింగ్ ప్రాక్టీస్,ప్రాక్టికల్స్, డిసర్టేషన్ కార్యక్రమాలను కేవలం కాగితాలకే పరిమితం చేస్తూ విద్యా రికార్డుల్లో తీవ్ర అవకతవకలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో వివరించారు.ఈ అంశంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సదరు కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## క్రీడా స్ఫూర్తితోనే సమాజ నిర్మాణం

### - బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి ఉష
### - ఘనంగా ముగిసిన జ్యోతిబా పూలే-అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్



పెద్దపల్లి,జూన్ 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష-ఆశిష్ పటేల్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా,పెద్దపల్లి నియోజకవర్గంలో గత రెండు నెలలుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జ్యోతిబా పూలే-అంబేద్కర్ జై యుగం క్రికెట్ టోర్నమెంట్ సోమవారం అట్టహాసంగా ముగిసింది.క్రీడా స్ఫూర్తిని చాటుతూ జరిగిన ఈ మెగా టోర్నమెంట్‌లో మొత్తం 140 జట్లు పాల్గొనగా,1,540 మంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. రెండు మసల పాటు జరిగిన ఈ క్రీడా సంబరాల్లో భాగంగా మొత్తం 141 మ్యాచులు నిర్వహించడం విశేషం.పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన అసెంబ్లీ స్థాయి ఫైనల్ మ్యాచ్‌లో 14వ వార్డు జట్టు మరియు చిన్నకాల్వల జట్లు హోరాహోరీగా తలపడ్డాయి.ఉత్కంఠభరితంగా సాగిన ఈ తుది పోరులో చిన్నకాల్వల జట్టు విజేతగా నిలిచి రూ.1లక్ష నగదు బహుమతి మరియు షీల్డ్‌ను కైవసం చేసుకుంది.రన్నరప్‌గా నిలిచిన 14వ వార్డు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతిని ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆమె క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా,యువతలో క్రమశిక్షణను,పట్టుదలను మరియు సమష్టి తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.జ్యోతిబా పూలే,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మన యువత క్రీడల్లోనూ రాణించి,సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి.గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ,క్రీడా స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్,మహిళా కన్వీనర్ సిరవేన స్వప్న,20వ వార్డు మాజీ కౌన్సిలర్ రెవల్లి స్వామి,14వ వార్డు కౌన్సిలర్ అస్లాం పర్వేజ్, చిన్నకల్వల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కృష్ణా రావు,సీనియర్ క్రికెటర్లు రాధాస్వామి,శ్రావణ్, అసెంబ్లీ కోఆర్డినేటర్లు అబ్దుల్ మాలిక్,ముల్మారి శేఖర్,భూమేష్,పట్టణ ఆర్గనైజర్లు ఆడమ్ బబ్బి,బొజ్జ శ్రావణ్,మండల ఆర్గనైజర్లు శ్రావణ్,మహేష్, అరవింద్, రాహుల్,సాగర్,అజీమ్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద కేసులో నిందితుడికి జైలు శిక్ష




సుల్తానాబాద్,జూన్ 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఏడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో బాధ్యుడైన డ్రైవర్‌కు సుల్తానాబాద్ కోర్టు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం...2017-జనవరి 15న కాసులపల్లి గ్రామానికి చెందిన 19 ఏళ్ల ఎర్రం అమరేందర్ రెడ్డి,దుబ్బపల్లి గ్రామం వద్ద రోడ్డు దాటుతుండగా,కనుకుల గ్రామానికి చెందిన చిలుక సురేష్ తన టవేరా వాహనాన్ని అతివేగంగా నడిపి అమరేందర్ రెడ్డిని ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అమరేందర్ రెడ్డిని కరీంనగర్‌లోని చెలిమెడ ఆనందరావు ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు.మృతుడి తండ్రి ఎర్రం నారాయణరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు,అప్పటి ఎస్ఐ బి.జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అనంతరం కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు.

సుదీర్ఘ విచారణ తర్వాత,ఈ కేసును విచారించిన సుల్తానాబాద్ న్యాయమూర్తి దుర్గం గణేష్ నిందితుడు చిలుక సురేష్ నేరం రుజువు కావడంతో అతనికి సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా వాదనలు వినిపించిన ఏపీపీ శ్యాంప్రసాద్ రావు,సాక్ష్యాధారాల సేకరణలో కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ దేవరాజులను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ అభినందించారు.

## నితిన్ చారిటబుల్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల వితరణ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 15 (ప్రజాకలం) కోర్టులో క్లయింట్ల వేయింటింగ్ కోసం ఏర్పాటు చేసిన నాలుగు సిమెంట్ బెంచీలను బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లయింట్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మీడియాషన్ కో ఆర్డినేటర్లు అయినా ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేశ్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లు విషయాన్ని నితిన్ చారిట్రబుల్ ట్రస్ట్ కి సమాచారం అందించగా, ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రాణావేన సత్యనారాయణ వెంటనే స్పందించి బెంచీలను అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. క్లయింట్ల సౌకర్యర్థం బెంచీలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు గంద్ర ప్రవీణ్ రావు, పోలకొండ దయాకర్ వర్మ, గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, వంగరి గంగరాజం, పులి నర్సయ్య, పుప్పాల లింబాద్రి, నేరెళ్ల శ్రీధర్, పడిగేల శ్రీనివాస్, మార్క వంశీ, గజేల్లి రాందాస్, అలాల శంకర్, కడారి యుగంధర్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకునికి తీవ్ర గాయాలు



ధర్మారం, జూన్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామం లో ఘోర ప్రమాదం జరిగింది. నంది మేడారం బైపాస్ రోడ్డులోని ఓ ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మత్తులు నిర్వహిస్తున్న మేడారం గ్రామానికి చెందిన కట్ట అశోక్ వయస్సు 34 సంవత్సరాలు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై తీగలపై విలవిలా కొట్టుకుంటుండగా విద్యుత్ సిబ్బంది స్థానికులు అతన్ని కిందకు దింపారు. అప్పటికే చర్మం కొంతమేరకు మాడిపోగా అతన్ని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో హాస్పటల్ తరలించేందుకు స్థానికులు ప్రయత్నం చేసి నప్పటికీ ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటు లో లేనందున ప్రైవేటు అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం కరీంనగర్ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం చికిత్స కొరకు అతని నీ హైదరాబాద్ తరలించి నట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - చెగ్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బ్యాచ్ 2007-08



వెల్గటూర్, జూన్ 15 : (ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2007-08 సంవత్సరం లో పదవ తరగతి చదివిన విద్యార్థులు బాల్యం లోని మధుర స్మృతులు మరువ లేనివని ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ అన్నారు. 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థు లు పూర్వ విద్యార్థుల తో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథులు గా పూర్వ ఉపాధ్యాయులు ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, రామయ్య, ఇల్లవుదిన్, మారుతీ, మనోహర్, చిలుకయ్య, వసంత్ రావు లు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు పూర్వ విద్యార్థి బండి శ్రీధర్ తెలిపారు.

## గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో టెక్స్ట నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుగుర్తి మునిందర్ ఆధ్వర్యంలో

ఎండపల్లి, జూన్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి )




జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో సోమవారం రోజున పాఠశాల ఆవరణ లో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఇనుగుర్తి మునిందర్ ఆధ్వర్యం లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని విద్యార్థు లకు టెక్స్ట బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుగుర్తి మునిందర్, సిహెచ్ రాజ్యలక్ష్మి, ఎం నరసింహ చారి, ఎస్ రవి, జి శ్రీనివాస్ రెడ్డి, జి శ్రీనివాస్, ఎల్ రమేష్, పి సరస్వతి, పి శారద, జె ప్రసన్న దీపిక, ఎం జ్యోతి సుంకే సుధారాణి, ఆర్ భూమేష్, బొడ్డు ప్రవీణ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఇనుగుర్తి మునీందర్ తెలిపారు.

## ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్న సొప్పరి శ్రీనివాస్ కు సన్మానం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 15 (ప్రజాకలం) ఇటీవల రాజమండ్రి ప్రపంచ తెలుగు మహాసభలో పాల్గొని సన్మానం పొందిన సందర్భంగా బండా లింగాపూర్ గ్రామ పంచాయతీ, జెడ్పిహెచ్ఎస్ బండలింగాపూర్ స్కూల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంస్థాన్ బండలింగాపూర్ గ్రామానికి చెందిన సొప్పరి శ్రీనివాస్ కు ఘన సన్మానం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ సంజీవ్,ఉప సర్పంచ్ రాకేశ్,స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇట్టెడి ప్రతాప్ రెడ్డి,వైస్ చైర్మన్ చిలుముల రాజేశ్, కన్వీనర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్, మెట్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిటి రాజేందర్, జంగ గంగ స్వామి,కూకట్ల రాజేందర్, గట్టయ్య,కూకట్ల భూమయ్య, బొల్లు శంకర్,రాచర్ల మేర విజయ్, ఇట్టెడి భూమరెడ్డి,శేఖర్,కార్తీక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



గొల్లపల్లి జూన్ 15 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలం లోత్తునూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.పాఠశాల ప్రారంభమైన మొదటి రోజునే విద్యార్థులకు పుస్తకాలు అందించడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. హెచ్ఎం కుమార స్వామి మాట్లాడుతూ పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ, విద్యార్థులకు త్రాగు నీరు ఇతర వసతులను దాతల సహకారంతో పూర్తి చేస్తామని అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒరగంటి మల్లేష్, పంచాయతీ కార్యదర్శి మణికంఠ, వార్డు సభ్యులు ఒరగంటి జాన్,లక్కం రవి, తౌటు రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రెడ్డి



పెద్దపల్లి,జూన్ 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ గా కొప్పుల వెంకట్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహించిన కొప్పుల వెంకట్ రెడ్డికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా అదనపు కలెక్టర్-రెవెన్యూగా పదోన్నతి లభించడంతో పెద్దపల్లి జిల్లాకు బదిలీ చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులను కలుసుకున్న కొప్పుల వెంకట్ రెడ్డి,ప్రజలకు పారదర్శకమైన,సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి. రఘునాయక్ జన్మదిన వేడుకలు

## సన్మానించిన శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొమ్ము కృష్ణ

నందిగామ జూన్ 15 ప్రజాకలం ప్రతినిధి : షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి. రఘునాయక్





జన్మదిన శుభాసందర్భంగా రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రఘునాయక్ గారు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని నేతలు ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల నందిగామ మండల ప్రెసిడెంట్ దేపల్లె కుమార స్వామి గౌడ్, ఎంకమ్మగూడ సర్పంచ్ అశోక్,ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,లింగారెడ్డిగూడ ఉప సర్పంచ్ అశోక్, చించెట్టి కృష్ణ గౌడ్,మాణిక్యం, బొమ్మగాళ్ల నరసింహ, అంజి యాదవ్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# పేకాట స్థావరం పై పోలీసుల మెరుపు దాడి

కరీంనగర్ ప్రతినిధి జూన్ 15 (ప్రజా కలం) చేగుర్తి గ్రామ శివారులో పే కాట ఆడుతున్నారని సమా చారం రాగా సిబ్బందితో అక్కడికి వెళ్ళి అక్కడ చెట్ల పొదల్లో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిని పట్టుకొని విచారించ గా వారు నారాయణరావు పల్లెకు చెందిన కొమ్ము మల్లే శం ,గొట్టం శ్రీనివాస్, చేగుర్తి కి చెందిన కూకట్ల లక్ష్మణ్, మూల వెంకటేష్ , పొన్నం రవి ,గుంటూరు పల్లి కి చెం దిన బజ్జీల శ్రీనివాస్ వారి వద్ద నుండి 18 వేల వంద రూపాయల మరియు వారి వద్ద మూడు మొబైల్ ఫోన్ల ను మరియు రెండు మోటా ర్ సైకిల్ లను స్వాధీనపర చుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమో దు చేసి అట్టి నిందితులను కోర్టులో హాజరు పరచబ డును అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్, జూన్ 15(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల రద్దీతో శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం

ప్రజా కలం న్యూస్ (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచి భక్తుల రద్దీ పెరగడంతో దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లను చేశారు.ప్రతి అమావాస్య రోజు పెబ్బేరు గ్రామానికి చెందిన భాగవత భాగవతర్ ఆంజనేయులు, హార్మోనిస్టు కృష్ణయ్య, తబలిస్ట్ బండలయ్య ఆధ్వర్యంలో గజేంద్రమోక్షం హరికథ గానం వినిపించారు. ఈ కార్యక్రమాలు దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది. దేవాలయానికి వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్, రాత్రి శివ శివాని హై స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న శాంతినగర్ సిఐ ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అమావాస్య సందర్భంగా సోమవారం అలంపూర్ నియోజకవర్గ శాంతినగర్ సిఐ శంకర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,అర్చకులు రవిఆచారి స్వాధరంగా స్వాగతం పలికారు.దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు చేశారు.చింతలముని గుడి పక్కన ఉన్నవిష్ణు మూర్తులను దర్శించుకున్నారు. అనంతరం సీఐ శంకర్ దంపతులకు స్వామివారి శేష వస్త్రం చిత్రపటం బహుకరించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

## ప్రజావాణికి 55 దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ప్రతినిధి జూన్ 15 (ప్రజా కలం న్యూస్)

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులలో 32 శాతం పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ వారం ప్రజావాణికి మొత్తం 55 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సంబంధిత వెబ్ సైట్ నుంచి ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించాల్సి ఉందన్నారు. సర్వే, రెవెన్యూ, హౌసింగ్, పంచాయతీరాజ్, మున్సిపల్, డిఆర్డిఏ, విద్యుత్ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజావాణి అర్జీలు రావడం జరిగిందని, సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైనందున మండలాల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలను సందర్శించి పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా కనీసం 20 శాతం ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారులందరూ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చేరేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ముందుకెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అంతకుముందు హైదరాబాదు నుంచి వచ్చిన ప్రజావాణి సమన్వయకర్త సహదేవ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజావాణి దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించకుంటే సంబంధిత శాఖల నుంచి అర్జీలను కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజావాణిపై జిల్లా నుంచి ముగ్గురు అధికారులకు శిక్షణ ఇచ్చారని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రెవిన్యూ శాఖలో అత్యధికంగా అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, భూ సమస్యలను ఎలాంటి ఇబ్బందులు రాకుండా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం ప్రజావాణిని రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నారని రాబోవు రోజుల్లో మండల స్థాయిలోనూ నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# గద్వాలలో భారీ దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు:

## ఇద్దరు నిందితుల అరెస్ట్, నగదుతో పాటు 60 తులలా వెండి, 9 తులాల బంగారం స్వాధీనం

గద్వాల ప్రతినిధి (ప్రజాకలం న్యూస్)

గద్వాల పట్టణంలో ఇటీవల జరిగిన ఒక భారీ దొంగతనం కేసును స్థానిక పోలీసులు అత్యంత ప్రతిభావంతంగా ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియా సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని ఒక తాళం వేసిన ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 7,000 నగదుతో పాటు 60 తులాల వెండి, 9 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

**జోరుగా తిరుగుతూ రెక్కీ.. ఆపై దొంగతనం**

పోలీసుల వివరాల ప్రకారం నిందితుల్లో ఒకరైన మహబూబ్ వెల్డింగ్ పని చేస్తుండగా, మరొకరు మేస్త్రీగా పని చేసేవారు. వీరిద్దరికీ వచ్చే సంపాదన సరిపోకపోవడంతో విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు తెరలేపారు.ఈ క్రమంలో గద్వాల పట్టణంలోని భీమ్ నగర్ పరిసరాల్లో బైక్‌పై తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను గమనించారు. పథకం ప్రకారం జూన్ 10, 2026 ఉదయం సమయంలో ఒక తాళం వేసిన ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదును దొంగిలించారు. ఆ వస్తువులను అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తుండగా పోలీసులకు చిక్కారు.

నిందితుడి వివరాలు:

ూ1: మహబూబు (వయస్సు 19 సంవత్సరాలు), వృత్తి: వెల్డింగ్ పని, నివాసం: చెనుగోనిపల్లి గ్రామం, గద్వాల మండలం.

స్వాధీనం చేసుకున్న సొత్తు:



9 తులాల బంగారం (పొడవైన గొలుసు, మంగళసూత్రం, జంట జుంకాలు, చెవి రింగులు, సైడ్ ఇయర్ రింగ్స్, చిన్న పిల్లల ఉంగరం, పెద్ద ఉంగరం, ముక్కు పుల్ల).60 తులాల వెండి.రూ. 7,000 నగదు.దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ (బైక్).

పోలీసుల చాకచక్యం – ఎస్పీ అభినందనలు

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీ కె. శ్రీనివాస రావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ పర్యవేక్షణలో గద్వాల సిఐ శ్రీను, కళ్యాణ్ ఎస్సై ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సిసి కెమెరాల దృశ్యాలు, సాంకేతిక నైపుణ్యం ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు సోమవారం ఉదయం గద్వాల పట్టణ శివారులోని చెనుగోనిపల్లి వెళ్లే రహదారి వద్ద బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం ఉదంతం వెలుగుచూసింది.

కేసును కేవలం 5 రోజుల్లోనే కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన గద్వాల సిఐ శ్రీను, కళ్యాణ్ ఎస్సై, పోలీస్ సిబ్బంది (ఇంద్రయ్య, కిరణ్, రామకృష్ణ) లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలుగా కొండ రాజమ్మ

## మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రం అందజేత



మల్హర్, జూన్ 15 ప్రజాకలం ప్రతినిధి

మల్హర్ రావు మండల సర్పంచుల ఫోరమ్ నూతన అధ్యక్షురాలుగా కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ నియమితులయ్యారు. ఆదివారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్పంచులందరూ సమన్వయంతో గ్రామల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సెల్ మెంబర్ దండు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితెల రాజయ్య పాల్గొన్నారు. అలాగే సర్పంచులు జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్, బండి స్వామి, చంద్రగిరి సంపత్, జ్యోష్న సరిన్ రావు, రజిత రమేష్ రెడ్డి, లింగస్వామి, నర్సింగరావు, గద్దం క్రాంతి, జాడి రాములు, మేకల రాజయ్య, ఓర్రే వనమ్మా రాజైలు, మంజుల, కో-ఆప్షన్ మెంబర్ కటకం శ్రీనివాస్, నాయకులు వేముల చంద్రయ్య, బూత్ లెవెల్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు, నాయకులకు, తోటి సర్పంచులకు కొండ రాజమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ వారాహి మాత మండల మహోత్సవం కార్యక్రమం

మల్హర్, జూన్ 15 ప్రజాకలం ప్రతినిధి...

మండల కేంద్రమైన తాడిచెర్ల లోని గౌండ్లవాడ లో గల "ఆనందమయి కనక దుర్గాదేవి నిలయము" లో శ్రీ వారాహి మాత వ్రత మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. సంతోష్ అయ్యగారు ఆధ్వర్యంలో గత 41 రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ మండల కాల వ్రతం బుధవారం నాటితో ముగింపు దశకు చేరుకుంది.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున అమ్మవారి ప్రత్యేక ప్రతిష్టాపనా కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించనున్నారు. ఈ వేడుకకు భవాని భక్తులు, ఆత్మీయులు మరియు కుటుంబ సభ్యులు పేరుపేరునా తరలివచ్చి, అమ్మవారి దివ్య రూపాన్ని దర్శించుకుని అభీష్ట కార్యసిద్ధిని పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు. కార్యక్రమానికి విచ్చేసే భక్తులందరికీ అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ (అన్నదానం) కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సంతోష్ అయ్యగారు ప్రార్థించారు.

# గంగన్నగూడ గ్రామంలో హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభం

## గ్రామస్థుల దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే



నందిగామ జూన్ 15 ( ప్రజా కలం ): ప్రతినిధి రూ. 1.25 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన సంద ర్భంగా గ్రామంలో ఆనందో త్సాహాలు నెలకొన్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఈ బ్రిడ్జి నిర్మాణంతో వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. గంగన్నగూడ గ్రామం నుంచి అనేక గ్రామాలకు రాకపోకలు కొనసాగుతున్నందున ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఈ పనిని పూర్తి చేశామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్న ఆయన, నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు.

# అన్నదానం..మహాదానం

## - సి ఎస్ కే నేతృత్వంలో అన్నదానం



నందిగామ జూన్ 15 (ప్రజా కలం):ప్రతినిధి నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప దేవాలయ సమీపంలో ఉన్న (సి ఎస్ కే) క్షేత్రంలో సోమవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని చమన్ లాల్ భగవద్ పేరుమీద నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు కిట్టు,అగ్గి ప్రసాద్,చించెట్టి లతశివకుమార్ గౌడ్, అగ్గి మమతసురేష్ గౌడ్, టైలర్ కృష్ణ,నాయకులు చించేటి కృష్ణగౌడ్, బి కృష్ణ యాదవ్, బొమ్మగల్ల నర్సింములు,కేశమోని రామచంద్రి,తడకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నెలల బకాయిల ఒకే విడత విడుదలతో సర్పంచులు ఆనందం

## - తెలంగాణ రాష్ట ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు

## - సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్



నందిగామ జూన్ 15 ( ప్రజా కలం ):ప్రతినిధి తెలంగాణ రాష్టంలోని గ్రామ పంచాయతీల సర్పంచులకు రాష్ట ప్రభుత్వం శుభవార్త అందించిందని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు అదే నెల 20వ తేదీన తమ బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధి,పారిశుధ్యం తాగునీటి సరఫరా,పచ్చదనం, సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి పలు అంశాల్లో వారు కీలక పాత్ర పోషిస్తున్నారు.అయితే గత ఐదు నెలలుగా గౌరవ వేతనాలు అందకపోవడంతో పలువురు సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రతి సర్పంచ్‌కు నెలకు రూ.6,500 గౌరవ వేతనం చెల్లిస్తోంది. డిసెంబర్ నుంచి మే నెల వరకు ఐదు నెలల బకాయిలుగా ఒక్కో సర్పంచ్‌కు రూ.32,500 చొప్పున వారి ఖాతాల్లో జమ చేశారని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచాలి

## - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్, 15(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):జిల్లాలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.



సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్దేశించిన లక్ష్యానికి మించి ఉద్యానవన పంటలను రైతులు సాగు చేసేలా అధికారులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం వల్ల రైతులు లాభాలు పొందగలుగుతారని వివరించారు. ప్రస్తుతం విపణిలో ఉద్యానవన పంటలకు డిమాండ్ ఉన్నదని, దీనికి అనుగుణంగా రైతులు ఉద్యానవన పంటల సాగు వైపు మళ్లాలని సూచించారు. తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలు కలుగుతాయని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తదనుగుణంగా రైతులకు క్షేత్రస్థాయిలో ఉద్యానవన పంటల సాగుపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో 286 దేవాలయాలపై దాడులు

### - హిందూ గర్జన సభ లో వక్తలు

తిరుపతి : గత వైసిపి ప్రభుత్వంలో హిందూ దేవాలయాల్లో విధ్వంసం సృష్టించారు. కల్తీనెయ్యితో తిరుమలను అపవిత్రం చేశారని ఎపి సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఆరోపించారు. తిరుపతిలో జరిగిన హిందూ గర్జన సభలో అయన ప్రసంగించారు.శ్రీనివాసానంద సరస్వతి మాట్లాడుతూ హిందువుల మనోభావాలతో ఆటలాడుకున్నారు. భూమన కరుణాకర్ తప్పు మీద తప్పులు చేస్తున్నాడు. భూమనను తిరుపతి నుంచి తరిమికొట్టాలి. కూటమి ప్రభుత్వం దేవాలయ వ్యవస్థను గాఢిలో పెడుతోంని అన్నారు.ఎపి సాధుపరిషత్ గౌరవాధ్యక్షుడు అట్లూరి నారాయణ, మాట్లాడుతూ వైసిపి హయాంలో 286దేవాలయాలపై దాడులు జరిగాయి. హిందూ వ్యతిరేకి వైఎస్ జగన్. భూమన చెప్పే నీతి వ్యాఖ్యలను ఎవరూ నమ్మరు. భూమన వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు.శివకామేశ్వరి పీఠం పీఠాధిపతి శివానందస్వామి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు హిందువుల మనోభావాలకు అనుగుణంగా పనిచేస్తున్నారు. సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందాం. హిందువుల్లో చైతన్యం తీసుకువస్తాం. భూమనకు రాక్షస బుద్ధులు ఎక్కువగా ఉన్నాయి. రానున్న ఎన్నికల్లో భూమన కుటుంబం నుంచి ఎవరు పోటీ చేసినా ఘోరంగా ఓడిస్తాం. బి.ఆర్.నాయుడు హయాంలో తిరుమలలో ఎన్నో మార్పులు చూస్తున్నాం. లడ్డూ ప్రసాదం, అన్నప్రసాదాల నాణ్యత పెరిగిందని అన్నారు.తిరుక్షేత్రాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఓంకార్ మాట్లాడుతూ హిందువుల ఐక్యత చాటుతాం. భూమన కరుణాకర్ రెడ్డిని తిరుపతి నుంచి తరిమేస్తాం. భూమన అన్యమతస్తుడు. టిటిడి ఛైర్మన్ గా భూమన ఉన్నప్పుడు తిరుమలలో అన్యమతప్రచారం జరిగిందని ఆరోపించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మచిలీపట్నం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కార్మికుల హాజరు అమలు విధానం పై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల నాణ్యతతో పాటు నిర్దేశిత లక్ష్యాల మేరకు కొనసాగాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## బంగారు మరియు వెండి వస్తువుల సమర్పణ

శ్రీశైలం : కాకినాడ జిల్లా, పెద్దాపురానికి చెందిన శ్రీ లలితా ఎంటర్ ప్రైజెస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, మట్టే శ్రీనివాస్, విద్యుల్లత దంపతులు శ్రీ స్వామిఅమ్మవార్లకు పలు వెండి వస్తువులను, బంగారు అభరణాలను సమర్పించారు. బంగారు నామాలు మరియు చంద్రవంక కలిగిన వెండి జటాజూటం, పలు వెండి పూజావస్తువులు మరియు బంగారు రుద్రాక్షమాల, మంగళసూత్రాలను వీరు సమర్పించడం జరిగింది. కాగా సమర్పించబడిన మొత్తం వెండి వస్తువుల బరువు 42 కేజీల 516 గ్రాములు కాగా, బంగారు అభరణాల బరువు 73 గ్రాముల 500 మిల్లీ గ్రాములు. వీటి విలువ సుమారు కోటి రూపాయల దాకా ఉంటుందని దాతలు తెలియజేశారు. ఈ బంగారు అభరణాలు మరియు వెండివస్తువులను దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఆలా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మట్టే శ్రీనివాస్ కుటుంబసభ్యులైన రోహన్, రాకేష్ సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ డైరెక్టర్ మరియు ఆదిత్యకృష్ణ తదితరులు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావుగారికి అందజేయడం జరిగింది. కార్యక్రమములో స్వామివార్ల ప్రధానార్చకులు వీరయ్యస్వామి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు విజయకుమార్ స్వామి, సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు, అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజిరవి, ధర్మప్రచార పర్యవేక్షకులు నాగేశ్వరరావు, అమ్మవారి ఆలయ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, ముఖ్యభద్రతా అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనము తో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## భవన నిర్మాణ కార్మికుల ర్యాలీ

### వేతనాలు పెంచాలని డిమాండ్

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మండలం తాపీ మేస్త్రీల యూనియన్ అధ్యక్షుడు కుంచాల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి శివాలయం చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కుంచాల నాగేంద్రబాబు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మేస్త్రీలు, కార్మికులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల జీవనం భారంగా మారిందన్నారు. తినే తిండి నుంచి కాలే కట్టె వరకు అన్ని ఖర్చులు పెరిగినా భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ రంగం ద్వారా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తున్నప్పటికీ, ఈ రంగంలో పనిచేసే కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం తగిన దృష్టి సారించడం లేదన్నారు. కార్మికులకు హెల్త్ కార్డులు, బీమా పథకాలు, సంక్షేమ సదుపాయాలు కల్పించాలని కోరారు. అమీన్‌పూర్ మండలానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు భారీ ఎత్తున హాజరై నిరసనకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, జనరల్ సెక్రటరీ సుబ్రమణ్యం, సంగమేష్, మధు, గోపి, అంజి, మురళి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## చుక్కలు చూపించిన బైకర్

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి, ఓ సామాన్య బైకర్ సాహసానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ రాంగ్ రూట్‌లో బస్సును నడిపిన డ్రైవర్‌కు ఆ బైకర్ అడ్డుగా నిలిచి, చివరికి బస్సును వెనక్కి తిప్పేలా చేసి హీరోగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే.. నగరంలోని రద్దీ ప్రాంతంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ ట్రాఫిక్‌కు ఎదురుగా, రాంగ్ రూట్‌లో వేగంగా బస్సును నడుపుకుంటూ వచ్చాడు. అదే సమయంలో అటుగా వస్తున్న ఓ యువకుడు ఇది గమనించి ఏమాత్రం భయపడలేదు. తన బైక్‌ను ఆ బస్సుకు సరిగ్గా ఎదురుగా ఆపేశాడు. బస్సు వేగానికి ఇతరులు పక్కకు తప్పుకున్నా, అతను మాత్రం వెనకడుగు వేయలేదు. దీంతో ఆగ్రహానికి గురైన డ్రైవర్ బస్సును కుడివైపునకు తిప్పి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. కానీ, ఆ బైకర్ కూడా పట్టువదలకుండా బస్సు వెళ్లే మార్గానికి మళ్లీ తన బైక్‌ను అడ్డంగా పెట్టాడు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బైకర్ చర్యను చూసి రోడ్డుపై ఉన్న ఇతర వాహనదారులు కూడా అతనికి మద్దతుగా నిలిచారు. చుట్టూ జనం చేరడం, బైకర్ ఏమాత్రం తగ్గకపోవడంతో ఆర్టీసీ డ్రైవర్‌కు పరిస్థితి అర్థమైంది. చేసేదేమీ లేక, బస్సును నెమ్మదిగా వెనక్కి తిప్పక తప్పలేదు. ఈ నడిరోడ్డు హైడ్రామాను అక్కడున్న వారు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు బైకర్ ధైర్యాన్ని మెచ్చుకుంటూ కామెంట్లు పెడుతున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఆర్టీసీ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## రేణిగుంటలో ఇసుక రీచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

కరీంనగర్ : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇసుక రీచ్ ద్వారా స్థానిక యువతకు, గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రీచ్ నిర్వహించడం వల్ల గ్రామానికే కాకుండా రాష్ట్రానికి కూడా ఆదాయం సమకూరుతుందన్నారు .ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాభివృద్ధి, ప్రజల జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డీసీ తండా ప్రభుత్వ పాఠశాలలో

# అల్పాహార ప్రోగ్రాం ప్రారంభం

### ఆరోగ్యవంతమైన విద్యార్థి అభివృద్ధి చెందనున్న భవిష్యత్తు

### ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం విద్యార్థుల ముఖాల్లో ఆనందం

### అల్పాహారం ప్రోగ్రాం తో బడిబాటకు కొత్త ఉత్సాహం

### విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా.. చదువుకు మరింత ఉత్సాహం




జూన్ 15, ప్రజాకలం ప్రతినిధి(వరంగల్/వర్ధన్నపేట)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాం సోమవారం వర్ధన్నపేట పట్టణంలోని డీసీ తండా ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈగ వేణు ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ దేవేందర్ హాజరై విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దేవేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యా ప్రగతిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అల్పాహారం ప్రోగ్రాంను అమలు చేయడం అభినందనీయమని అన్నారు. ఉదయం పనులకు వెళ్లే తల్లిదండ్రులకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని, పిల్లలు ఖాళీ కడుపుతో పాఠశాలకు రావాల్సిన పరిస్థితులు తొలగిపోతాయని పేర్కొన్నారు.పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి, చదువుపై ఆసక్తి మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితంతో పాటు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుందని కొనియాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈగ వేణు మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి పోషకాహారం ఎంతో అవసరమని, ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆకలి లేకుండా తెలంగాణ రాష్ట్ర

# విద్యార్థులకి అక్షరాభ్యాసం

### ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకానికి ఘన శ్రీకారం

### విద్యార్థుల ఆరోగ్యం-విద్యాభివృద్ధే లక్ష్యం : మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి



జూన్ 15 ప్రజాఫలం ప్రతినిధి, (వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార పథకాన్ని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆకలితో తరగతి గదులకు వెళ్లకుండా, ఉదయం నుంచే ఉత్సాహంగా విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అల్పాహార పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందడంతో పాటు వారి ఆరోగ్యం మెరుగుపడి, విద్యా ఫలితాలు కూడా మరింత మెరుగవుతాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇప్పటికే మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, డిజిటల్ విద్య వంటి అనేక సౌకర్యాలను కల్పిస్తోందని, ఇప్పుడు అల్పాహార పథకం ద్వారా విద్యార్థుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాలల్లో అందించే అల్పాహారం నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులకు ఆదేశించారు. ప్రతిరోజూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, వార్డు కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహార పథకంపై హర్షం వ్యక్తం చేశారు.

# నాలుగేళ్లుగా ఎదురుచూపులు

జగిత్యాల : కొత్త పింఛన్ల దరఖాస్తుదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పథకం కింద కొత్త పింఛన్లను ఇస్తామని గతంలో ప్రభుత్వం సంకేతాలు అందించింది. దీంతో నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులు సంతోషించారు. కానీ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున పింఛన్లకు సంబంధించి సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో నిరాశకు గురయ్యారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రతినెల 2,19,480 మంది వివిధ రకాల పింఛన్లను తీసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు 2022 ఆగస్టులో చివరిసారిగా పింఛన్లను మంజూరు చేసింది.

**లక్షకు పైగా దరఖాస్తులు...** పింఛన్ల కోసం పలువురు కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల్లో దరఖాస్తులు అందించారు. ప్రజాపాలన కార్యక్రమాల్లో జిల్లావ్యాప్తంగా సుమారు లక్ష వరకు దరఖాస్తులు వచ్చినట్లు అంచనా ఉంది. అర్హులైన లబ్ధిదారులు ప్రజావాణిలో, ఆనలైన ద్వారా దరఖాస్తు చేయడమే కాకుండా నేరుగా గ్రామపంచాయతీలు, మండల పరిషత కార్యాలయాల్లో అధికారులకు దరఖాస్తులు అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 1,15,000 మందికి పైగా వివిధ రకాల పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అంచనా ఉంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల మందికి కొత్త పింఛన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ప్రకటించింది. జిల్లాలో పలువురు దరఖాస్తుదారులు పలు రకాల




ధ్రువపత్రాలను మీ సేవ కేంద్రాల ద్వారా తీసుకున్నారు. ప్రధానంగా భర్త మరణ ధ్రువీకరణ, వయస్సు నిర్ధారణ కోసం ఆధార్, సదరం క్యాంపుల్లో పొందిన దివ్యాంగుల ధ్రువీకరణ తదితర పత్రాలు తీసుకొని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పింఛన్ల కోసం ఎదురుచూసినా ఫలితం దక్కలేదు.

**వితంతువులకు వెంటనే...**

వృద్ధాప్య పింఛన్ పొందే వ్యక్తి చనిపోతే మృతి భార్య జీవించి ఉంటే ఆమెకు వెంటనే వితంతు పింఛన మంజూరు చేస్తున్నారు. కానీ వయస్సు రీత్యా 65 ఏళ్లు దాటిన వారికి, సదరం క్యాంపు ద్వారా దివ్యాంగుల సర్టిఫికెట్ పొందిన వారికి, చిన్నవయస్సులో భర్త చనిపోయిన వారికి, ఒంటరి మహిళలు, బీడీ, గీతా, చేనేత కార్మికులకు కొత్త పింఛన్లు మంజూరు కావడం లేదు. సుమారు నాలుగేళ్లుగా పింఛన్ల కోసం కార్యాల యాల చుట్టూ దరఖాస్తుదారులు తిరుగుతున్నారు. అంతేకాకుండా ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో సైతం పింఛన్లు ఇప్పించాలంటూ అధికారులను, సర్పం చలను వేడుకుంటూ మళ్లీ దరఖాస్తులను అందజేశారు.

## రాజ్యాంగ సంస్థలను బలహీనపరుస్తున్న కేంద్రం

కరీంనగర్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. శనివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్‌లో సర్ పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని, ఇలాంటి తరుణంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకూలురను, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుట్రలో భాగంనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) చేపట్టిందని ఆయన ఆరోపించారు. సర్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఆదమరిస్తే పార్టీకి అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత బూత్ స్థాయి కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించి, కొత్తగా అర్హత పొందిన యువత పేర్లు నమోదు చేయించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను గుర్తించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) పై కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు మానకొండూర్ నియోజకవర్గ సమన్వయకర్త, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అవగాహన కల్పించారు.

## కట్ర్యాల గ్రామంలో నాంపల్లి లక్ష్మణ్‌కు ఘన నివాళి

### -కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



జూన్ 15 ప్రజా కలం ప్రతినిధి: ( వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన నాంపల్లి లక్ష్మణ్ మరణించగా, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్, యాకుబ్ రెడ్డి మధుతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాద సమయంలో పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలను పరామర్శించిన మంత్రి పొన్నం

హుస్నాబాద్ : హుస్నాబాద్ నుండి కరీంనగర్కు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల పురోగతి, పనుల నిర్వహణ, వేతనాల చెల్లింపులు, పని పరిస్థితుల గురించి కూలీలతో మాట్లాడారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేసారు. గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి కల్పించడంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోంది. కూలీల సంక్షేమానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకం సమర్థవంతంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేస్తున్నానని అన్నారు.

## కోరుకొండ అంకాలమ్మ ఆలయంలో అన్నసంతర్పణ

కోరుకొండ : గ్రామంలోని శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయంలో శనివారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు అన్నప్రసాదం స్వీకరించి తరించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు విజయవంతం చేశారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి బిజెపి నాయకుడు కంబాల శ్రీనివాస్ లక్ష రూపాయలు విరాళం ఇచ్చారని ఆలయ కమిటీ తెలియజేశారు.

## విధి నిర్వహణలో లైన్మెన్‌కు విద్యుత్ షాక్

### పోల్‌పై నుంచి కిందపడడంతో తీవ్ర గాయాలు

తిరుపతి : వెంకటగిరి విద్యుత్ శాఖ పరిధిలో... విధి నిర్వహణలో ఉన్న జూనియర్ లైన్ మెన్ పోతన (23)కు విద్యుత్ షాక్ నిర్వహణలో ఉన్న ఓ లైన్మెన్‌కు విద్యుత్ షాక్ తగలడంతో విద్యుత్ స్తంభం (పోల్) పై నుంచి కిందపడిపోయి తీవ్రంగా గాయపడిన ఘటన వెంకటగిరి సబ్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గాయపడిన ఉద్యోగిని వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి. మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారుఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అయితే, సంబంధిత అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం, విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేయకుండా పనులు చేపట్టడం వంటి కారణాల వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని తల్లిదండ్రులు, స్థానికులు, ఆరోపిస్తున్నారు. లైన్మెన్ ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన మీడియా ప్రతినిధులకు సంబంధిత ఉన్నతాధికారి సరైన సమాచారం ఇవ్వడానికి నిరాకరించారు. ఘటనకు సంబంధించిన వివరాలు అడిగినప్పటికీ స్పందించకుండా తప్పించుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలు, గాయపడిన ఉద్యోగి ఆరోగ్య పరిస్థితి, భద్రతా నిబంధనలు పాటించారా లేదా అనే అంశాలపై స్పష్టత ఇవ్వకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజలకు సమాచారం అందించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు మౌనం వహించడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఘటనపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, ప్రమాదానికి గల కారణాలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రకృతి పరిరక్షణే లక్ష్యంగా జేఎన్‌టీయూహెచ్‌లో మొక్కలు నాటిన విద్యార్థులు

హైదరాబాద్ : ప్రధాన మంత్రి సూచనల మేరకు ప్రకృతి పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం లక్ష్యంగా ఖష్త్రఆ స్కాలర్ చల్ల రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎల్.సైదా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సంగారెడ్డి, ప్రతినిధి జూన్ 15 ( ప్రజా కలం): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులను సమగ్రంగా పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంగీత తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిశీలించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎలాంటి జాప్యం చేయరాదని చెప్పారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ డివిజన్లు మరియు కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 62 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్లో 31, సంగారెడ్డి డివిజన్కు 15, ఆందోల్ డివిజన్లో 0, నారాయణఖేడ్ డివిజన్లో 10, జహీరాబాద్ డివిజన్లో 6 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి

శంషాబాద్, జూన్ 15, (ప్రజా కలం)

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి ఆధ్వర్యంలో మంజూరు చేయించాడు ఆ గుర్తింపు కార్డులను నేడు శంషాబాద్ లేబర్ అడ్డా దగ్గర ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రాగిరి చేతుల మీదుగా కార్మికులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలకరాజు భవన



నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్వతాలు మరియు నర్రా గిరి మాట్లాడుతూ లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించే వరకు ఏఐటీయూసీ.భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్మికులకు ఐదు రూపాయలకు మధ్యాహ్న భోజనం పథకాన్ని లేబర్ అడ్డాల దగ్గర అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశాడు గుర్తింపు కార్డులు పొందని ఇతర కార్మికులందరూ వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు గుర్తింపు కార్డుల మంజూరు కోసం ప్రయత్నం చేసిన నర్రగిరి గిలకరాజును అభినందించారు.

## గజ్వేల్ కోర్టులో 28 ట్రాఫిక్ కేసుల పరిష్కారం

### రూ 1.65 లక్షల జరిమానా వసూలు

### ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్: డి.సత్యనారాయణ

గజ్వేల్:15 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ ప్రథమ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్ కోర్టులో సోమవారం మొత్తం 28 ట్రాఫిక్ సంబంధిత కేసులు పరిష్కరించబడగా, రూ 1,65,500 జరిమానా వసూలు చేసినట్లు గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ డి.సత్యనారాయణ తెలిపారు. పరిష్కరించిన కేసుల్లో 25 మద్యం సేవించి వాహనం నడిపిన (డ్రంకెన్ డ్రైవింగ్) కేసులు ఉండగా, వాటికి సంబంధించి ?1,50, 500 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 3 కేసుల్లో 15,000 జరిమానా వసూలు చేసినట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనల అమలు అత్యంత కీలకమని ఆయన అన్నారు.




ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, ప్రయాణ సమయంలో తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు.



## నిర్దేశించిన గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చేరు జూన్ 15 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా రెండు సర్కిళ్ల పరిధిలోని 9 డివిజన్ల లో చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధానంగా నూతన కాలనీలలో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున.. పారిశుధ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించడంతోపాటు ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బొల్లారం స్టేడియం, పాటి వివేకానంద స్టేడియంల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని.. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు రెండు సర్కిళ్ల కు సంబంధించిన 250 కోట్ల నిధులు తిరిగి డివిజన్లలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు కేటాయించాలని ఇప్పటికే సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు విన్నవించడం జరిగిందని తెలిపారు ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ లు ఫైజాన్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

పటాన్ చేరు జూన్ 15 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో గుమ్మడిదల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి ఉప సర్పంచ్ పోచయ్య బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని తెలిపారు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేయాలని సూచించారు



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు

మధు, హర్ష, అనిల్ కుమార్ అరుణ్ తేజ, సాయి, శ్రీకాంత్ శ్రీను, హరీష్, నరేష్ సాజిద్ ఖాన్ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ర్యాగటమ్మ జాతర

### తరలివచ్చిన భక్తజనం.....



సిద్దిపేట ప్రజాకలం జూన్ 15.

దౌల్తాబాద్ మండల పరిధిలోని శేరిపల్లి బందారం గ్రామంలో సోమవారం ర్యాగటమ్మ జాతరను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం చుట్టూ మహిళలు బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను అలరించాయి. జాతర సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ కళ్యాణ్ నకర్ పద్మాబాయ్ నర్సింగరావు దంపతులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గజ్వేల్ మాజీ కౌన్సిలర్ స్రవంతి శ్రీనివాస్ తదితరులు మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై అరుణ్ కుమార్, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీతో జాతర ప్రాంగణం సందడిగా మారింది. అనంతరం గంప రవి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, చలివేంద్రం నిర్వాహకులు గంప రవి, వెంకటేష్, సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో పర్యటించి రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన ఏఈ హరీష్

### ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, జూన్ 15,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం నాదర్గుల్ డివిజన్-57 బడంగ్పేట్ సర్కిల్ -16 బడంగ్పేట్ సర్కిల్-16 లోని మారుతీ నగర్ కాలనీ ప్రజలు తమ కాలనీలో ఉన్న పలు సమస్యలను తెలియజేయుటకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఐసీసీ



విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది. అనంతరం స్థానికులు కాలనీలో ఉన్న డ్రైనేజీ, రోడ్ల దుస్థితి తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను విన్న బోయపల్లి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత ఏఈ హరీష్ కి ఫోన్ చేసి, తక్షణమే కాలనీకి రప్పించారు. అనంతరం అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

సమస్యలను పరిశీలించిన ఏ ఈ హరీష్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కొత్తగా సాంక్షన్ మంజూరు చేసి, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మారుతీ నగర్ కాలనీలో ఉన్న సమస్యలను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారి దృష్టికి, అలాగే చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి, దృష్టికి శంషాబాద్ జోనల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మారుతీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ లింగం యాదవ్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఆర్గనైజేషనల్ సెక్రటరీ నాగరాజ్ గౌడ్, ఆర్గనైజేషనల్ సెక్రటరీ శివకుమార్ ,జాయింట్ సెక్రటరీ బండి రమ, జనరల్ సెక్రటరీ వెంకటేష్ గౌడ్, ట్రెజరర్ శ్రీకాంత్ రెడ్డి, కాలనీ వాసులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవసుగూరు వీరభద్ర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి దంపతులు

శంషాబాద్ ,షాద్‌నగర్, జూన్ 15 (ప్రజా కలం)

సోమావతి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని కర్ణాటక రాష్ట్రం, రాయచూరు జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రమైన దేవసుగూరు వీరభద్ర స్వామి దేవాలయాన్ని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, చౌలపల్లి చరిత ప్రతాప్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. సోమవారం ఆలయానికి చేరుకున్న వీరు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.?ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి న్యూస్ లైన్' ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, రైతాంగం సంతోషంగా ఉంటూ అన్ని రంగాల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తన ప్రాతినిధ్య నియోజకవర్గమైన షాద్‌నగర్ ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని, నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు కి వేదాశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ దర్శనంలో వీరితో పాటు శంషాబాద్‌లోని శ్రీ సాయి విహార్ కాలనీకి చెందిన ప్రముఖులు అశోక్‌రెడ్డి దంపతులు, శ్రీరామ్‌రెడ్డి దంపతులు కూడా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## బిఎల్ఓ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జూన్ 15,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజవర్గంలో తుక్కుగూడ లో గల ఎస్ఎస్ కన్వెన్షనల్ లో జరిగిన బిఎల్ఓ సమావేశం మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి,టీపీసీసీ కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసిన సమావేశ సమన్వయకర్త బి ఎల్ ఆర్ ల మాస్టర్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బూతు స్థాయిలో ఉన్న ఏజెంట్ల నుంచి ఏ విధంగా వివరించాలో పూర్తిగా విశ్లేషణ చేసి ప్రతి ఒక్క కార్యకర్తకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్,మాజీ కార్పొరేటర్ గజ్జల రామచంద్ర, సీనియర్ నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ రావుల లింగం, జల్పెల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అహ్మద్ బామ్ ,ఎం ఎం సి ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ , సీనియర్ నాయకులు గిరి నాయక్, మదారి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

**– డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి**

**ప్రత్యేక సమగ్ర సవరణ పై నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ బిఎల్ఏ లకు అవగాహన కార్యక్రమం**

**హాజరైన ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్, టీజిఐఐసి చైర్ పర్సన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి లు**

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 15 (ప్రజా కలం):

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని డిసిసి అధ్యక్షురాలు, టీజీఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్లో టిపిసిసి ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించనున్న సర్ కార్యక్రమంపై బీఎల్ఏలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఎల్ఏలు కృషి చేయాలన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఈ విషయంలో ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు మాట్లాడుతూ బిఎల్ఏలు సర్ కార్యక్రమం పై అవగాహన కల్పించుకోవడమే కాకుండా ప్రజలకు అవగాహన కల్పించి తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించే విధంగా కృషి చేయాలన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, ట్రైనర్ రాజీవ్, పుడ్డు కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఏ లు పాల్గొన్నారు.

# పేదవారికి పెదన్న లాగా అండగా నిలిచిన ఎమ్మెల్యే

**బాబామ్మా కు 250,000 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

శంషాబాద్, జూన్ 15, (ప్రజా కలం)

పేదవారికి పెదన్న లాగా అండగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిలిచారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం రాళ్లగూడ కు చెందిన గాయత్రీ మిల్క్ సెంటర్ రవి చినమ్మ చిర్ల బాబామ్మా కు 250,000- రెండు లక్షల యాభై వేల రూపాయల హాస్పటల్ చికిత్స నిమిత్యం అందించి పేదవారికి పెదన్న లాగా అండగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఎంత గానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బండి గోపాల్ యాదవ్ మున్సిపల్ మాజీ వైస్ చెర్మన్ దూడల వెంకటేష్ మాజీ నర్సింగ్ మార్కెట్ కమిటీ చెర్మన్ సినీయర్ నాయకులు చెంద్రారెడ్డి జెట్ట సీదులు గారు బంటీ సంజయ్ గారు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మక్త మాసాన్ పల్లి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలు..

**సర్పంచ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరిన 50 మంది వివిధ పార్టీల నేతలు..**

గజ్వేల్ నియోజకవర్గం:15 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం మక్త మాసాన్ పల్లి గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫహీమ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఒంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో గ్రామంలోని బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఒంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి,కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎన్ పార్టీలోకి చేరిన నాయకులు,కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం నుండి స్వాగతం తెలియజేస్తున్నానని అన్నారు. కెసిఆర్ హయం లో గజ్వేల్ బాగా అభివృద్ధి చెందిందని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం చెందారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భూముల రేట్లు,రైతుల విలువలు పడిపోయాయని యువత బాగా ఆలోచిస్తుందని మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తేనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆ లక్ష్యంతోనే మక్త మాసాన్ పల్లి గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో చాకలి రాజు,గణేష్, ప్రశాంత్,వెంకటేష్,భాను,ప్రకాష్, ఫర్హాన్, వేణు,మహేష్,వివేకానంద,భాను గౌడ్, అజయ్,ప్రశాంత్ లు తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరంలోని అన్ని గ్రామాలను ఫోర్త్ సిటీలో కలిపేంత వరకు పోరాటం చేస్తాం

**- మహేశ్వరం మండలంలో అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలి**

**- ఫ్యూచర్ సిటీలో మహేశ్వర మండలాన్ని కలపడానికి తీర్మానాలు చేద్దాం- ఫ్యూచర్ సిటీ జేపసీ చైర్మన్ రఘుపతి**

**- ఫ్యూచర్ సిటీ జేపసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత**

మహేశ్వరం , జూన్15,(ప్రజా కలం)

మహేశ్వరం మండలంలో ఉన్న అన్ని గ్రామాలను ఫోర్త్ సిటీలో కలిపేంత వరకు పోరాటం చేస్తామని ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి, ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత, జేఏసీ సభ్యులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, వర్కల యాదగిరి, గదగూటి మహేందర్ ముదిరాజ్, శ్రీహరి, సుదర్శన్ తదితరులు అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ నాయకులు ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలం పూర్తి విలీనం కోరుతూ ఫ్యూచర్ సిటీలో కేవలం కొన్ని గ్రామాలను మాత్రమే కలపకుండా మహేశ్వర మండలాన్ని పూర్తిగా విలీనం చేసేలా భవిష్యత్తు కార్యాచరణ పై ప్రధాన అజెండాగా చర్చించారు. ఆ దిశగా పోరాటం చేయాలని కార్యాచరణకు రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన మహేశ్వరం మండల ప్రాంతం అన్ని రంగాల్లో వెనకబడి



ఉందన్నారు. మనలో ఐక్యత లోపం నిర్లక్ష్యం కారణంగా మన కళ్ళముందే మన ప్రాంతంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మన మహేశ్వరానికి అన్యాయం జరగబోతుందన్నారు. చారిత్రాత్మకమైన మహేశ్వరం మండల ప్రాంతం అన్ని రంగాల్లో వెనకబడి ఉందన్నారు. ఈ ప్రాంతంలో వివిధ రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగారన్నారు. మనలో ఐక్యత లేక పోవడంతో ఆయా రాజకీయ పార్టీలకు కొమ్ము కాస్తూ మన ప్రాంత అభివృద్ధిని చేసుకోలేక పోయామన్నారు. మన ప్రాంతంలో ఉన్న వివిధ కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం, మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు, బాగుండాలంటే ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని కలపాల్సిందే అన్నారు. మన ప్రాంత భవిష్యత్తు కోసం రాజకీయ జెండాలు పక్కన పెట్టి కేవలం ఫ్యూచర్ సిటీలో కలపడం కోసమే మన పోరాటం అని గుర్తుంచు కోవాలన్నారు. మహేశ్వరం మండల మనగడను కాపాడు కోవడానికి యుద్ధానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపేంత వరకు పోరాటం ఆపేది లేదన్నారు. ప్రాంత అభివృద్ధి కోసం ఎంత వరకైనా పోరాటం చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు పెట్టండి తీర్మానాలు చేయండి. లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు, అభివృద్ధి అడ్డుకుంటే పుట్టగతులు ఉండవన్నారు. ఐక్యమత్యంగా ఉండి పార్టీలకతీతంగా మన ప్రాంత అభివృద్ధికి సహకరించుకుందాం అన్నారు. చేతులు జోడించి నమస్కరించి చెబుతున్నాము గ్రామంలో ప్రతి సర్పంచ్ ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఫ్యూచర్ సిటీకి అనుకూలంగా తీర్మానాలు చేయించి ప్రభుత్వానికి పంపిద్దాం తెలిపారు. మహేశ్వరం మండలాన్ని పూర్తిగా ఫ్యూచర్ సిటీలో కలిపి ఎందుకు సహకరించాలని కోరారు.

# శ్రీగిరిపల్లి ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రం విజయవంతంగా ముగింపు

గజ్వేల్:15 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా రైతులు, గ్రామస్తులు సంబరాలు నిర్వహించి, కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన నిర్వాహకులను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నెంటూరి కుమార్ మాట్లాడుతూ, రైతులకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపట్టిన చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెంటూరి కుమార్, చిమ్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలరాజ్, వెంకట్ ముదిరాజ్, భాస్కర్,హరీష్, పొట్టరాజు,పొట్ట మల్లేశం,చెబర్తి వెంకటేష్, హనుమంత్ రెడ్డి,వెల్డింగ్ వెంకటేష్, తిమ్మక్కపల్లి రవి,డాకూరి వెంకటేష్, పాండవుల నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదర్శ రైతులుగా గుర్తింపు పొందిన మానుక కనకయ్య,వేముల కరుణాకర్‌లను ఘనంగా సన్మానించారు. ఐకేపీ సెంటర్ హమాలీ అధ్యక్షుడు రాజు,ఐకేపీ సెంటర్ నిర్వాహకుడు సీఏ కళ్యాణ్,డప్పు నర్సమ్మలను కూడా సన్మానించి వారి సేవలను కొనియాడారు. గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# మార్కుక్ కు వరంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్

**-శాశ్వత భవనాల నిర్మాణానికి 16.62 కోట్ల మంజూరు-జిల్లా కలెక్టర్ కె.హైమావతి**

గజ్వేల్ నియోజకవర్గం:15 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కె.హైమావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వరగంటి శాస్త్రితో కలిసి పాఠశాలలోని తరగతి గదులు,మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడంతో పాటు తిరిగి సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా నాలుగు బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు సెక్షన్లలో 100 మంది ప్రీ-ప్రైమరీ విద్యార్థులు, 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రతి తరగతిలో 40 మంది చొప్పున మొత్తం 320 మంది విద్యార్థులు చేరారని తెలిపారు. మొత్తంగా 420 మంది విద్యార్థులతో పాఠశాల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అదనంగా మరో రెండు సెక్షన్లలో కూడా విద్యార్థులను చేర్చనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా అక్కడి నుంచే మర్కుక్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారని తెలిపారు. నేటి నుంచి పాఠశాలలో తరగతులు అధికారికంగా ప్రారంభమయ్యాయని చెప్పారు. గతంలో పోలీసు సిబ్బంది నివాసాల కోసం ఉపయోగించిన భవనాలను ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్వహణ కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. పాఠశాలకు శాశ్వత భవనాల నిర్మాణం కోసం రూ. 16.62 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ,స్థానిక మండల స్థాయి అధికారులు, విద్యార్థుల



# ఆలయాల్లో ఘనంగా అమావాస్య పూజలు

**అన్నదాన కార్యక్రమాలు-జంపన ప్రతాప్**




కంటోన్మెంట్: జూన్ 15: ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని పలు ఆలయాల్లో సోమవారం అమావాస్య పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. న్యూ బోయినపల్లి బాపూజీ నగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం, జయనగర్ చౌరస్తా శివ పార్వతి అపార్ట్మెంట్ సమీపంలోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల వద్ద ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియ, ఆలయ కమిటీల ప్రతినిధులు ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య, అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహా, శ్రీకాంత్, రామరావు, కృష్ణ, క్రాంతి, విట్టల్ రావు, సాయి, విజయలక్ష్మి, పవన్, వరప్రసాద్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






నరేంద్ర మోదీ భారతదేశ రాజకీయ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన నాయకులలో ఒకరుగా గుర్తింపు పొందారు. ఆయన నాయకత్వంలో భారత్ ఆర్థిక, సాంకేతిక, రక్షణ, విదేశాంగ రంగాల్లో విశేష పురోగతి సాధించారు. ప్రపంచ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠను పెంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అనేక దేశాలు గుర్తించాయి.

2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మోదీ "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే నినాదంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా విస్తృతగా ప్రచారమైంది.

అంతర్జాతీయంగా కూడా మోదీకి విశేష గుర్తింపు లభించింది. విదేశీ దేశాల నుంచి అత్యధిక అత్యున్నత పౌర పురస్కారాలు పొందిన భారత ప్రధానమంత్రిగా ఆయన నిలిచారని పలు నివేదికలు పేర్కొన్నాయి. సైప్రస్, మారిషస్, భూటాన్, రష్యా, బ్రెజిల్ తదితర దేశాలు తమ అత్యున్నత గౌరవాలతో ఆయనను సత్కరించారు.

భారత్ను ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ అభివృద్ధికి కొత్త దిశను చూపించాయని మద్దతుదారులు అభిప్రాయపడుతున్నారు. జీ–20 అధ్యక్షత, అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు, అభివృద్ధి చెందుతున్న దేశాల తరఫున భారత స్వరం బలంగా వినిపించడం వంటి అంశాలు ఆయన విదేశాంగ నాయకత్వానికి ఉదాహరణలుగా చెప్పబడుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే కొన్ని నాయకుల ప్రజాదరణ సర్వేలలో కూడా మోదీ అగ్రస్థానాల్లో నిలిచినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇది ఆయనకు దేశీయంగానే కాక అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు లభించింది.

"దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, భారత గౌరవాన్ని ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన నాయకుడు నరేంద్ర మోదీ. ఆయన నాయకత్వం కోట్లాది భారతీయులకు స్ఫూర్తి, భారత భవిష్యత్తుపై విశ్వాసానికి ప్రతీక."

**పేదల సంక్షేమమే లక్ష్యంగా...**

మోదీ ప్రభుత్వం "సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్ -- సబ్కా ప్రయాస్" అనే నినాదంతో సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి కోసం కృషి చేసింది. ప్రధానమంత్రి జనధన్ యోజన ద్వారా కోట్లాది పేదలకు బ్యాంకు ఖాతాలు తెరవడంతో ఆర్థిక వ్యవస్థలో వారికి భాగస్వామ్యం కల్పించింది. ప్రత్యక్ష నగదు బదిలీ (DBT) ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమయ్యే విధానాన్ని అమలు చేసి పారదర్శకతను పెంచింది.

అదేవిధంగా ఉజ్వల యోజన ద్వారా పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడగా, ఆయుష్మాన్ భారత్ ద్వారా పేద కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసింది. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, దివ్యాంగులు వంటి అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి సమగ్ర అభివృద్ధికి మార్గదర్శనము చేసింది. పేదల సాధికారత, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి అనే లక్ష్యాలతో ముందుకు సాగిన మోదీ ప్రభుత్వం, సంక్షేమాన్ని దేశాభివృద్ధికి పునాదిగా మార్చిందని చెప్పవచ్చు.

**ఉజ్వల యోజన -- మహిళల ఆరోగ్యం, సాధికారతకు వరప్రసాదం...**

భారతదేశంలో గ్రామీణ మరియు పేద కుటుంబాలు చాలా కాలంగా వంట కోసం కట్టెలు, బొగ్గు, పిడకలు వంటి సంప్రదాయ ఇంధనాలపై ఆధారపడేవి. వీటి వల్ల వంటగదిలో అధికంగా పొగ ఏర్పడి మహిళలు మరియు చిన్నపిల్లలు అనేక ఆరోగ్య సమస్యలకు గురయ్యేవారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం Pradhan Mantri Ujjwala Yojana (PMUY) అనే పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకువచ్చి వారి ఆరోగ్యం, భద్రత మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరిచింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజనను 2016 మే 1న ప్రారంభించారు. ఈ పథకం కింద పేద కుటుంబాలకు చెందిన మహిళల పేరుమీద ఉచిత ఎల్పీజీ (LPG) గ్యాస్ కనెక్షన్లు అందజేయబడుతున్నాయి. ముఖ్యంగా బీపీఎల్ (BPL) కుటుంబాలు, ఎస్సీ, ఎస్టీ, గిరిజనులు, అంత్యోదయ కుటుంబాలు మరియు ఇతర ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ పథకం ప్రయోజనం చేకూరుస్తోంది. ఉజ్వల యోజన అమలుకు ముందు గ్రామీణ మహిళలు రోజూ గంటల తరబడి పొగతో నిండిన వంటగదుల్లో పనిచేసేవారు. దీనివల్ల శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా, దగ్గు, కంటి సమస్యలు మరియు ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు ఎక్కువగా కనిపించేవి. LPG వాడకం పెరగడంతో ఈ సమస్యలు గణనీయంగా తగ్గాయి. ప్రధానమంత్రి ఉజ్వల యోజన భారతదేశంలోని కోట్లాది మహిళల జీవితాల్లో ఒక విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంక్షేమ పథకం. ఇది మహిళలను వంటగది పొగ నుంచి విముక్తి చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, వారి గౌరవం, భద్రత మరియు సాధికారతను కూడా పెంపొందించింది. అందువల్ల ఉజ్వల యోజనను మహిళల ఆరోగ్యానికి, కుటుంబ సంక్షేమానికి మరియు దేశ అభివృద్ధికి తోడ్పడే ఒక మహత్తర పథకంగా చెప్పవచ్చు.

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన -- పేదల సొంతింటి కల సాకారం**

భారతదేశంలో ప్రతి కుటుంబానికి సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అత్యంత ముఖ్యమైన సంక్షేమ పథకాలలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (PMAY) ఒకటి. పేదలు, మధ్యతరగతి ప్రజలు, నిరుపేద కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకునేందుకు ఈ పథకం గొప్ప అవకాశాన్ని కల్పించింది. "2022 నాటికి అందరికీ ఇల్లు" అనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ పథకం దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 2015లో ప్రారంభమైన ఈ పథకం రెండు ప్రధాన విభాగాలుగా అమలవుతోంది. అవి ప్రధానమంత్రి ఆవాస్ యోజన -- గ్రామీణ (PMAY-G) మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన -- పట్టణ (PMAY-U). గ్రామీణ ప్రాంతాల్లో గృహరహితులకు పక్కా ఇళ్లు నిర్మించడానికి ఆర్థిక సహాయం అందించగా, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేదలు మరియు మధ్యతరగతి ప్రజలకు గృహ కొనుగోలు లేదా నిర్మాణం కోసం సబ్సిడీలు అందిస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా నిర్మించబడే ఇళ్లు బలమైన నిర్మాణ ప్రమాణాలతో, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్డి వంటి ప్రాథమిక సౌకర్యాలతో కూడి ఉంటాయి. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయడం వల్ల అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పథకం అమలవుతోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేద కుటుంబాలు గుడిసెల నుంచి పక్కా ఇళ్లలోకి మారి మెరుగైన జీవన ప్రమాణాలను పొందాయి.

పట్టణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలు (EWS), తక్కువ ఆదాయ వర్గాలు (LIG), మధ్య ఆదాయ వర్గాలు (MIG) గృహ రుణాలపై వడ్డీ సబ్సిడీలను పొందుతున్నాయి. దీనివల్ల గృహ రుణ భారం తగ్గి, సొంత ఇంటిని కొనుగోలు చేయడం సులభమైంది. ముఖ్యంగా మహిళల పేరుతో లేదా మహిళలను సహ యజమానులుగా చేర్చడం ద్వారా మహిళా సాధికారతకు కూడా ఈ పథకం దోహదపడుతోంది.

ఈ పథకం సామాజికంగా కూడా విశేష ప్రభావాన్ని చూపింది. సొంత ఇల్లు కలిగి ఉండటం వల్ల కుటుంబాలకు భద్రత, గౌరవం, ఆత్మవిశ్వాసం పెరిగాయి. పిల్లలకు మెరుగైన విద్యా వాతావరణం, కుటుంబ సభ్యులకు ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులు అందుబాటులోకి వచ్చాయి. గృహ నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయి. లక్షలాది మంది కార్మికులు, మేస్త్రీలు, నిర్మాణ రంగానికి చెందిన ఇతర వర్గాలు ఉపాధి పొందాయి.

నేటి వరకు దేశవ్యాప్తంగా కోట్లాది ఇళ్లు ఈ పథకం ద్వారా నిర్మించబడి లబ్ధిదారులకు అందించబడ్డాయి. అనేక కుటుంబాలు తమ జీవితకాల కల అయిన సొంత ఇంటిని పొందగలిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో గృహరహితుల సంఖ్య గణనీయంగా తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో కూడా అందుబాటు ధరల్లో గృహాలను పొందే అవకాశం పెరిగింది.

మొత్తంగా, ప్రధానమంత్రి ఆవాస్ యోజన భారతదేశంలోని పేదలు మరియు మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన చారిత్రాత్మక పథకం. ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం. ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలు సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితాన్ని గడుపుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయి. "ప్రతి ఒక్కరికీ ఇల్లు" అనే లక్ష్యాన్ని సాకారం చేయడంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కీలక పాత్ర పోషిస్తూ భారతదేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాది వేస్తోంది.

**స్వచ్ఛ భారత్ మిషన్ -- పరిశుభ్ర భారత నిర్మాణానికి మహోద్యమం....**

భారతదేశ అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఉంది. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా దేశ అభివృద్ధికి కూడా దోహదపడతాయి. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు భారత ప్రభుత్వం 2014 అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ను ప్రారంభించింది. మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్రమైన భారతదేశాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభానికి ముందు దేశంలోని అనేక గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రత సమస్యలను ఎదుర్కొన్నాయి. బహిరంగ మలవిసర్జన, చెత్త నిర్వహణలో లోపాలు, తగిన మరుగుదొడ్ల కొరత వంటి సమస్యలు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపేవి. ముఖ్యంగా మహిళలు, పిల్లలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితులను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ ఈ మహోద్యమాన్ని ప్రారంభించింది.

స్వచ్ఛ భారత్ మిషన్ను రెండు భాగాలుగా అమలు చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, పరిశుభ్రతపై అవగాహన, తాగునీటి వసతుల మెరుగుదలపై దృష్టి పెట్టారు. స్వచ్ఛ భారత్ మిషన్ (పట్టణ) ద్వారా నగరాల్లో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, రహదారుల పరిశుభ్రత, పారిశుధ్య సౌకర్యాల అభివృద్ధిని చేపట్టారు.

ఈ కార్యక్రమం ద్వారా కోట్లాది వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు నిర్మించబడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరుగుదొడ్ల వినియోగం గురించి అవగాహన కల్పించారు. మహిళల గౌరవం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి ఉండేలా చర్యలు తీసుకున్నారు. దీనివల్ల బహిరంగ మలవిసర్జన గణనీయంగా తగ్గింది. స్వచ్ఛ భారత్ మిషన్ కేవలం మరుగుదొడ్ల నిర్మాణానికి మాత్రమే పరిమితం కాలేదు. పరిశుభ్రతను ఒక ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో చైతన్యం కల్పించారు. ప్రతి పౌరుడు తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే బాధ్యతను గుర్తు చేశారు.

పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ఇంటింటికి చెత్త సేకరణ, తడి మరియు పొడి చెత్త వేరు చేయడం, రీసైక్లింగ్ కేంద్రాల ఏర్పాటు, చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం వంటి చర్యలు చేపట్టారు. అనేక నగరాలు పరిశుభ్రతలో పోటీపడుతూ "స్వచ్ఛ సర్వేక్షణ్" ర్యాంకింగ్స్లో మెరుగైన స్థానాలను సాధించేందుకు కృషి చేశాయి.

స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితుల్లో కూడా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. పరిశుభ్రమైన వాతావరణం కారణంగా అంటువ్యాధుల వ్యాప్తి తగ్గింది. పిల్లల ఆరోగ్యం మెరుగుపడింది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భద్రత, గౌరవం పెరిగింది. పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ కార్యక్రమం తోడ్పడింది.

అయితే పరిశుభ్రతను శాశ్వతంగా కొనసాగించడం పెద్ద సవాలుగా ఉంది. మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు వాటి నిరంతర వినియోగం, చెత్తను సరైన విధంగా నిర్వహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజలు కూడా తమ బాధ్యతను గుర్తించి సహకరించాలి.

స్వచ్ఛ భారత్ మిషన్ భారతదేశంలో పరిశుభ్రత రంగంలో ఒక చారిత్రాత్మక ఉద్యమంగా నిలిచింది. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రతి భారతీయుడి బాధ్యతగా మారింది. పరిశుభ్రమైన వీధులు, పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన నగరాలు దేశ అభివృద్ధికి పునాది. మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు పరిశుభ్రతను తన జీవితంలో భాగంగా చేసుకుంటేనే స్వచ్ఛ భారత్ లక్ష్యం పూర్తిగా సాకారం అవుతుంది. పరిశుభ్రమైన భారతదేశం ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన భారతదేశానికి ప్రతీకగా నిలుస్తుంది.

"స్వచ్ఛతే సేవ -- స్వచ్ఛ భారత్ మనందరి బాధ్యత" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు కట్టుబడి ఉండాలి. ఇదే స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క అసలు స్ఫూర్తి.

**ఆయుష్మాన్ భారత్ -- ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య భద్రతా పథకం....**

భారతదేశంలో పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం 2018 సెప్టెంబర్ 23న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణానికి ఈ పథకం ఒక మైలురాయిగా నిలిచింది.

భారతదేశంలో అనేక పేద కుటుంబాలు తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు చికిత్స ఖర్చులు భరించలేక అప్పుల పాలవుతున్నారు. కొంతమంది తమ ఆస్తులను అమ్ముకోవాల్సిన పరిస్థితులు కూడా ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం "సబ్కా సాథ్, సబ్కా వికాస్" లక్ష్యంతో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టింది.

**రైతుల సంక్షేమం -- మోదీ ప్రభుత్వ కృషి...**

భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశం. దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందనే భావనతో కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకుంది. రైతుల ఆదాయం పెరగడం, సాగు వ్యయాలు తగ్గడం, పంటలకు సరైన ధర లభించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ కల్పించడం వంటి అనేక లక్ష్యాలతో పలు సంస్కరణలు చేపట్టింది.

**డిజిటల్ ఇండియా -- సాంకేతిక విప్లవం**

భారతదేశాన్ని డిజిటల్ శక్తిగా మార్చే లక్ష్యంతో 2015 జూలై 1న భారత ప్రభుత్వం ప్రారంభించిన అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమం డిజిటల్ ఇండియా. ఈ కార్యక్రమం దేశంలోని ప్రతి పౌరుడికి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం, ప్రభుత్వ సేవలను ఆన్లైన్లో అందించడం, డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడం మరియు భారతదేశాన్ని జ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం లక్ష్యంగా రూపొందించబడింది. ఆధునిక సాంకేతికతను ప్రజల జీవితాల్లో భాగం చేసి, పారదర్శకత, వేగం, సమర్థతను పెంచడంలో డిజిటల్ ఇండియా కీలక పాత్ర పోషిస్తోంది.

**ఆత్మనిర్భర్ భారత్ -- స్వావలంబన భారత నిర్మాణానికి మహత్తర ఉద్యమం...**

భారతదేశాన్ని ఆర్థికంగా, సాంకేతికంగా, పారిశ్రామికంగా స్వయం సమృద్ధి దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రారంభించబడిన గొప్ప కార్యక్రమమే ఆత్మనిర్భర్ భారత్ అభియాన్. 2020లో ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా మహమ్మారి సమయంలో భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించడానికి, దేశీయ ఉత్పత్తిని పెంచడానికి, విదేశీ ఆధారపడుదలను తగ్గించడానికి ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ఉద్యమం కేవలం ఆర్థిక పునరుద్ధరణకే పరిమితంకాకుండా, భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో బలమైన, స్వావలంబన కలిగిన దేశంగా మార్చే దిశగా ఒక దీర్ఘకాలిక దృష్టితో రూపొందించబడింది.

**జాతీయ భద్రతకు ప్రాధాన్యం...**

దేశ అభివృద్ధి, శాంతి, సుస్థిరత మరియు ప్రజల సంక్షేమానికి జాతీయ భద్రత అత్యంత కీలకమైన అంశం. ఒక దేశం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎంత అభివృద్ధి చెందినా, భద్రత లేకుంటే ఆ అభివృద్ధి నిలకడగా కొనసాగదు. అందువల్ల ప్రతి దేశం తన సరిహద్దులను, ప్రజలను, వనరులను మరియు సార్వభౌమాధికారాన్ని రక్షించుకోవడానికి జాతీయ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుంది.

జాతీయ భద్రత అనేది కేవలం సైనిక రక్షణ మాత్రమే కాదు. దేశ సరిహద్దుల భద్రత, అంతర్గత శాంతి భద్రత, ఉగ్రవాద నిర్మూలన, సైబర్ భద్రత, ఆర్థిక భద్రత, ఆహార భద్రత, ఇంధన భద్రత వంటి అనేక అంశాలను కలిగి ఉంటుంది. దేశ ప్రజలు భయభ్రాంతులు లేకుండా జీవించగలగడం, తమ పనులను స్వేచ్ఛగా నిర్వహించగలగడం కూడా జాతీయ భద్రతలో భాగమే.

**ఆర్టికల్ 370 రద్దు --**
**భారత సమైక్యతకు చారిత్రాత్మక మైలురాయి...**

2019 ఆగస్టు 5వ తేదీ భారతదేశ చరిత్రలో ఒక అత్యంత కీలకమైన మరియు చారిత్రాత్మకమైన రోజుగా నిలిచిపోయింది. ఆ రోజు కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370ను అమలులో లేకుండా చేస్తూ సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. దీనితో పాటు జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించి, జమ్మూ కాశ్మీర్ మరియు లడఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ నిర్ణయాన్ని అనేక మంది భారత సమైక్యతను బలోపేతం చేసిన చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణిస్తారు.

**సామాజిక న్యాయం -- సమాన అవకాశాలతో సమగ్ర అభివృద్ధి..**

సామాజిక న్యాయం అనేది భారత రాజ్యాంగం నిర్దేశించిన ముఖ్యమైన లక్ష్యాలలో ఒకటి. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, హక్కులు మరియు అభివృద్ధి ఫలాలు అందేలా చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. గత సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ (SC), ఎస్టీ (ST), ఓబీసీ (OBC) మరియు ఇతర వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అనేక చర్యలను చేపట్టింది.

ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులను పరిరక్షించేందుకు రూపొందించిన చట్టాలు, ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం (SC/ST Prevention of Atrocities Act) సమర్థవంతంగా అమలవుతోంది. ఈ చట్టం ద్వారా సామాజిక వివక్ష, అన్యాయం, దాడులు వంటి ఘటనలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడింది. బాధితులకు న్యాయం అందించడంతో పాటు వారి భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. "సేవ, సుశాసనం, అభివృద్ధి అనే త్రిసూత్రాలతో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై మరింత గౌరవాన్ని సంపాదించింది. రాబోయే కాలంలో కూడా వికసిత భారత్ లక్ష్య సాధనకు ఈ ప్రయాణం మరింత వేగంగా కొనసాగాలని ప్రతి భారతీయుడు ఆకాంక్షిస్తున్నారు."



విట్రౌతు రాము. (వర్మ)
సీనియర్ జర్నలిస్ట్
బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానల్
బీజేపీ రాష్ట్ర నాయకులు
9398969039

### భూమి చిస్తూ తెస్తే కాంగ్రెస్ కు

# పుట్టగతులు ఉండవు

### -సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్

భూదాన్ పోచంపల్లి జూన్ 15 ( ప్రజా కలం )

భూమి చిస్తూ తెస్తే కాంగ్రెస్ కు ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవుని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో మల్లీ పటేల్, పట్వారి వ్యవస్థకు జీవంపోస్తే సహించే లేదని అన్నారు. ఆదివారం పోచంపల్లి సీపీఎం మండల



కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు కమ్యూనిస్టులు, పేద రైతాంగం, ప్రజలందరూ కలిసి పోరాడిన ఫలితంగా 1984 జనవరి 6న పటేల్, పట్వారి వ్యవస్థను,భూమి చేస్తున్న ఎన్టీరామారావు రద్దు చేశారని తెలిపారు. వక్రబుద్ధి కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పాత విధానాన్ని తీసుకురావడానికి కసరత్తు చేస్తున్నట్లు స్వయంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ఖమ్మం పర్యటనలో బయటపెట్టాడని అన్నారు.నాలుగు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం భూమికి రకం వసూలు చేస్తానని ప్రకటించడం సీపీఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.రైతుల నుండి ఏదోరకంగా పన్నులు వసూలు చేసి తమ ప్రభుత్వ ఖజానా నింపుకోవాలనే ఆలోచన సరైనది కాదని ఇట్టి నిర్ణయాన్ని వెంటనే విరమించుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని జహంగీర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు,పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామంలో మౌలిక వసతులు కల్పించండి-తుంగతుర్తి రవి

మేడిపల్లి జూన్ 15 (ప్రజాకలం న్యూస్)

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్,10 వ డివిజన్ పీర్జాదిగూడలో ఉన్న వైకుంఠధామాన్ని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి



నాయకులతో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వైకుంఠ ధామంలో ఉన్న మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అక్కడ నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచాలని అధికారులను కోరారు. వైకుంఠధామంలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ మజర్, పంగ రాజు,సంతోష్ రెడ్డి,నాగార్జున, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ల మండల అధ్యక్షులుగా గొడ్డేటి సత్యం

వలిగొండ జున్ 15 ప్రజాకలం:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఉపసర్పంచ్ల పోరం.మండల కమిటీని మండల కేంద్రంలోనీ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సురకంటి శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ ల మండల



అధ్యక్షుడిగా గొడ్డేటి సత్యం, ఉపాధ్యక్షులుగా వడ్డేమాను దేవేందర్,పెద్దబోయిన చంద్రకళ, శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శులుగా మలుగ మాధవి,అంబటి సాయికుమార్,కార్య నిర్వహణ అధ్యక్షుడిగా మీసాల నరేష్,కార్యదర్శిగా పల్లపు శ్రీకాంత్,సహాయ కార్యదర్శిగా కుసంగి రాములు,కోశాధికారిగా ప్రశాంత్,గౌరవ సలహాదారులుగా సల్ల ఐలయ్య,శ్రీనివాస్,రావుల ధనమ్మ,పసుల బాలస్వామిలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## యాసిన్ షరీఫ్ కార్యాలయాన్ని సందర్శించిన మోతే శోభన్ రెడ్డి

హైద్రాబాద్ జూన్ 15(ప్రజాకలం న్యూస్)

తెలంగాణ ఉద్యమకారుల కమిటీ మెంబర్ మోతే శోభన్ రెడ్డి ఆదివారం అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా హైద్రాబాద్ సెంట్రల్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మెన్ యాసిన్ షరీఫ్ తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చినట్టు యాసిన్ షరీఫ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యమకారులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది

## -టియు జేఏసీ కమిటి మెంబర్ మోతె శోబన్ రెడ్డి



హైద్రాబాద్ జూన్ 15(ప్రజాకలం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని ఉద్యమకారుల కమిటీ మెంబర్ మోతే శోభన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మహాసభ ఉద్యమకారుల జేఏసీ అంబర్పేట్ అధ్యక్షులు బోయి వెంకటరమణ,సి.దేవానంద్,పెంటం నర్సింహా అధ్యక్షతన ఆదివారం అంబర్పేట్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కమిటీ మెంబర్ మోతే శోభన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పులి జగన్,దూసరి శ్రీనివాస్ గౌడ్, యాసిన్ షరీఫ్, న్యాయవాది శారదాగౌడ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఆశలు,ఆశయాలు, నిధులు, నియామకాలు, స్వపరిపాలన కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం 25 వేల పెన్షన్ వంటి డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని ఆ దిశగా ప్రభుత్వంతో కమిటీ పక్షాన మాట్లాడి సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.టీయు జేఏసీ యాక్షన్ కమిటి చైర్మెన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్క కుటుంబానికి లబ్ధి చేయకుండానే ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదని, గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం కొంత మెరుగని అన్నారు.100 రోజుల్లో ఉద్యమకారుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.లేదంటే ఉద్యమకారుల జంగ్ ప్రారంభం అవుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు స్థానం కల్పించాలని ఏఐసీసీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది ఏ.కరుణాకర్ రెడ్డి,టి యుజేఏసీ అధ్యక్షులు గాజుల యాదగిరి,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమ్మల శోభారాణి, కే సత్య,దోమ చంద్రకళ, ఎమ్మార్పీఎస్ రమేష్,ఉద్యమ నాయకురాళ్లు లావణ్య, వెంకటలక్ష్మి,అరుణ స్వరూప,గుర్రం విష్ణు,రఘు,భాష తదితరులు పాల్గొన్నారు.

### యాదగిరిగుట్ట మండల సర్వసభ్య సమావేశంలో

# కుమ్మరుల నూతన బాడీని ఏకగ్రీవం

- యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా ములుగు నరసింహ ఏకగ్రీవ ఎన్నిక
- కుమ్మరులు ఐక్యతతో ముందుకు రావాలి. ఐక్యతతోనే రాజకీయ శక్తి వస్తుంది




**యాదాద్రి భువనగిరి:**
**జూన్ 15 ప్రజా కలం ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS) రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతి రావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ కోశాధికారి ఆమంచి రాజలింగం నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ,కోశాధికారి తాడూరి ఆంజనేయులు అసోసియేట్ అధ్యక్షులు తాడూరు వెంకటేష్ గార్ల ఆదేశాలతో యాదగిరిగుట్ట మండలం సర్వసభ్య సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ మండల బాధ్యతలు తీసుకున్న వారు బాధ్యతతో ఉండాలని, కులానికి సమయం ఇవ్వాలని అన్నారు. కుమ్మరులలో ఐక్యత ముఖ్యమని, అది ఉంటేనే మనకు రాజకీయ చైతన్యం వస్తుందని, తద్వారా మన హక్కులను సాధించుకునే దిశగా ప్రయత్నం చేయవచ్చునని అన్నారు. కుమ్మర్లు రాజకీయంగా ఎదగాలంటే మనందరం సంఘటితం కావాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షునిగా ములుగు నర్సింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా కొరటూరి మచ్చేందర్, ప్రధాన కార్యదర్శిగా కుందనపల్లి సిద్ధులు, కోశాధికారి దేవరుప్పల బిక్షపతి, గౌరవాధ్యక్షులు పారెల్లి సిద్ధులు, ఉపాధ్యక్షులు జాగిళ్ళపురం లక్ష్మయ్య దొమ్మాటి వేణుగోపాల్, బేతాళ వెంకటయ్య, ఉద్యోగ విభాగం అధ్యక్షులు కుందనపల్లి సిద్ధిరాములు ప్రధాన కార్యదర్శి కట్కూరు రమేష్, వృత్తిదారుల విభాగం అధ్యక్షులు కందుకూరి యాదయ్య ప్రధాన కార్యదర్శి కాటుకూరి నరసయ్య, యువత విభాగం అధ్యక్షులు గంగాదారి సాగర్ లను 23 గ్రామాల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో యాదగిరిగుట్ట మండల కుమ్మర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధరి జంగయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేష్, సలహాదారులు గంగాధర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మాట మహేష్, జిల్లా కార్యదర్శి గుమ్మడిల్లి రమేష్, ఉద్యోగ విభాగశీ అధ్యక్షులు తాడూరి సత్యం, యువత విభాగం అధ్యక్షులు జివిలీకపల్లి వెంకటేష్, జిల్లా ప్రచార కార్యదర్శి గుమ్మిడెల్లి భాస్కర్ ల తోపాటు యాదగిరిగుట్ట మండల 23 గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కుమ్మర సంఘం సీనియర్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రస్తుతం యువతలో మాదకద్రవ్యాల వినియోగం ఆందోళనకరం

### -మాజీ కార్పోరేటర్ మహాలక్ష్మి రమన్ గౌడ్

### అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా...

### జీవిఆర్ కరాటే అకాడమీ సరికొత్త ప్రపంచ రికార్డు ప్రయత్నం - పోస్టర్ ఆవిష్కరణ

**హైద్రాబాద్ జూన్ 15(ప్రజాకలం న్యూస్)**

ప్రస్తుతం యువతలో మాదకద్రవ్యాల వినియోగం ఆందోళనకరంగా పెరుగుతున్న నేపథ్యంలో సమాజంలో అవగాహన కల్పించడం, యువతను క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ వైపు మళ్లించడం ఎంతో అవసరమని హిమాయత్నగర్ మాజీ కార్పొరే టర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు హైద్రాబాద్ నారాయణగూడలోని జివిఆర్ కరాటే అకాడమీలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈ నెల 26న జరగనున్న సరికొత్త ప్రపంచ రికార్డు ప్రయత్నానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహాలక్ష్మి రామన్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ప్రాముఖ్యతను యువతకు తెలియజేయడానికి జివిఆర్ కరాటే అకాడమీ చేపడుతున్న ఈ ప్రపంచ రికార్డు ప్రయత్నం అభినందనీయమని అన్నారు.జూన్ 26వ తేదీ ఉదయం పదిన్నర గంటలకు జివిఆర్ కరాటే అకాడమీలో డాక్టర్ జి.ఎస్.గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో కేవలం 26 సెకన్లలో 6 మంది విద్యార్థుల తలలపై ఉంచిన 26 ఆపిల్స్ను హ్యాండ్ చాప్ స్ట్రైక్ ద్వారా పగలగొట్టి సరికొత్త ప్రపంచ రికార్డు



నెలకొల్పనున్నట్లు తెలిపారు.ఈ వినూత్న ప్రదర్శన వేగం,కచ్చితత్వం, ధైర్యసాహసాలు, కరాటే నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుందని, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో ఒక ప్రత్యేక రికార్డుగా నమోదు కానుందని చెప్పారు.ఈ ప్రపంచ రికార్డు ప్రయత్నంలో విద్యార్థులు భార్గవ్ సాయి,ప్రణీత్,నైతిక్ రెడ్డి,సంజన,తన్వి, చిన్మయి ప్రియ పాల్గొననున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన జీవనశైలి సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రపంచ రికార్డు ప్రయత్నాన్ని విజయవంతం చేసేందుకు విద్యార్థులు ఎంతో కష్టపడి సాధన చేస్తున్నారని తెలిపారు. సమాజానికి మంచి సందేశం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డాక్టర్ రవికుమార్, హైకోర్టు న్యాయవాది గంగాధర్,సీనియర్ కరాటే మాస్టర్ రాధేశ్యామ్ తివారీ, అడ్వకేట్ కల్పన తివారీ,అకాడమీ సీనియర్ మాస్టర్ల అమృతరెడ్డి,గణ సంతోషినీరెడ్డి, అవిజ్ఞ వెంకట్ రెడ్డి, గౌతమి,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా బాక్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్





హైదరాబాద్, జూన్ 15 (ప్రజా కలం ప్రతినిధి)

నగరంలోని అత్తాపూర్ నెక్స్ ఎరీనా వేదికగా 'బాక్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్' (బీసీపీఎల్) సీజన్-5 పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. యష్ జోషి ఆధ్వర్యంలోని వైడీఐ ఈవెంట్స్ అండ్ వెడ్డింగ్స్ సంస్థ బి.పి.పి విశ్వవిద్యాలయం సహకారంతో ఈ సామాజిక క్రీడా పండుగను విజయవంతంగా నిర్వహించింది. జూన్ పద్నాలుగున మధ్యాహ్నం రెండు గంటల నుండి అర్ధరాత్రి వరకు సాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం పదహారు జట్లు తలపడ్డాయి. ఒక్కో జట్టులో ఎనిమిది మంది చొప్పున నూట ఇరవై ఎనిమిది మంది క్రీడాకారులు ఏడు ఓవర్ల ఫార్మాట్‌లో జరిగిన ఈ పోటీలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ క్రీడా సంబరానికి పరంపర, జ్యోతి ఏజెన్సీలు సహాయక స్పాన్సర్లుగా వ్యవహరించాయి.

తీవ్ర ఉత్కంఠ రేపిన ఫైనల్ మ్యాచ్‌లో భాగ్యనగర్ టైగర్స్ జట్టు అద్భుత విజయంతో విజేతగా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన మార్వాడీ రాయల్స్ జట్టు నిర్ణీత ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి డెబ్బై రెండు పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన భాగ్యనగర్ టైగర్స్ జట్టు లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించి ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. మార్వాడీ రాయల్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది.

టోర్నీలో రాణించిన క్రీడాకారులకు వ్యక్తిగత అవార్డులు అందజేశారు. మార్వాడీ రాయల్స్ ఆటగాడు అభి ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా, భాగ్యనగర్ టైగర్స్ బౌలర్ సునీల్ యాదవ్ ఉత్తమ బౌలర్‌గా నిలవగా, టర్ఫ్ వారియర్స్ జట్టుకు చెందిన సిద్ధార్థ్ 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' పురస్కారాన్ని దక్కించుకున్నాడు.

ఈ ముగింపు వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్తలు రాజేష్ గోయల్, డాక్టర్ అజై కుమార్ అగర్వాల్, అరుణ్ దకోటియా, గోపాల్ బల్దావా ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు సామాజిక సత్సంబంధాలను పెంపొందిస్తాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేశవ్ రిన్వా, ఆర్.పి. శర్మ, భరత్ చందా, అభిషేక్ పారిక్, పవన్ మిశ్రా, నితేష్ అగర్వాల్, ఆకాష్ అగర్వాల్, ముఖేష్ జోషి మరియు దినేష్ శర్మ తదితరులు పాల్గొని తమ సహకారాన్ని అందించారు.



# ముంబైలో యుద్ధపిపాసి ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 15:

యుద్ధపిపాసి ట్రంప్ భారతానికి వ్యతిరేక విషం కక్కుతూ, అమాయక భారతీయ పౌరులను చంపుతు న్నప్పుడు, దేశపు "నాన్-బయోలాజికల్" ప్రధాని నరేంద్ర మోదీ గారి 56ఇంచుల ఛాతీ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను కాపాడడంలో విఫలమైందని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) నిరసన వ్యక్తపర్చారు. ట్రంప్ చర్యలను ఖండించడానికి సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం పరేల్ నాకా, కీర్తి మహల్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ ముంబై కార్యదర్శి కామ్రేడ్ మిలింద్ రానాడే మాట్లాడుతూ దేశ ప్రధాని తన విదేశీ యజమాని డొనాల్డ్ ట్రంప్ ముందు లొంగిపోయాడని, అమాయక భారతీయులను అమెరికా చేసిన హత్యను సాధారణంగా ఖండించే ధైర్యం కూడా ప్రధానికి లేదని దుయ్యబట్టారు. భారత ప్రధాని "కాంప్రమైజ్డ్" అయ్యారని రానాడే ఆరోపించారు. మరోవైపు ఇరాన్ వ్యతిరేక యుద్ధంలో భారతదేశానికి ఆర్థిక నష్టం కలిగించడమే కాకుండా, ఇప్పటివరకు ట్రంప్ ప్రభుత్వం దాదాపు 15మంది అమాయక భారతీయ పౌరులను చంపిందని, ఐతే ఇట్టి ఘటన పట్ల "విశ్వగురు" మౌనంగా ఉండడం దౌర్భాగ్యమని నిందించారు.

ఐతే ఇలాంటి పరిస్థితిలో పీఎం లొంగిపోయినా, ఈదేశ ప్రజలు లొంగిపోలేదని, దేశ సార్వభౌమత్వం, ప్రతిష్ట చెక్కుచెదరకుండా శ్రామికులం ఉన్నామని స్పష్టం చేశారు. ఈ నిరసనలో ముస్లిం మేధావి ఫిరోజ్ మిఠిబోర్వాల, సీనియర్ కామ్రేడ్ సుకుమార్ దామ్లే, చారుల్ జోషి, అమీర్ ఖాజీ, ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, భారతీయ మహిళా పరిషత్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చివర్లో ట్రంప్ దిష్టి బొమ్మ పై చెప్పులు కొడుతూ, నరహంతకుడు ట్రంప్ ముర్దాబాద్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

## సర్పంచ్ గుండేటి లతీశా భూమా రెడ్డి

## కుకునూరు జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

## 30 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేత



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 15:

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని వేల్పూర్ మండలం కుకునూరు గ్రామ సర్పంచ్ గుండేటి లతీశా భూమా రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కుకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి. హరిచరణ్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ లతీశా భూమా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప సర్పంచ్ ఎద్దండి రమేష్, గ్రామ సచివాలయ కార్యదర్శి భార్గవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మగ్రి రూప చెన్నారెడ్డి, వార్డు సభ్యులు గంగాధర్ ప్రత్యేక అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లతీశా భూమా రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కోసం గతంలోనే తన నెలవారీ జీతాన్ని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా పాఠశాలలో మరిన్ని వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాగృతి, మణిదీప్, హర్షవర్ధన్, నిఖిల్, నిహాల్‌లతో పాటు మొత్తం 30 మంది విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు టి. హరిచరణ్ తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయ బృందం పఠాని గంగాధర్, శ్రీధర్ రావు, రవీందర్, మల్కన్నా, అశోక్, నాగరాజు, చరణ్ దాస్, హరిత, ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, ఉపాధ్యాయులు నరేందర్, నాగేంద్ర, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# మా ముఖ్యమంత్రిని, పిసిసి అధ్యక్షున్ని విమర్శించే స్థాయి ప్రశాంత్ రెడ్డిది కాదు.

## ఆయన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు.

## -బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్..



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 15:

10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వివిధ హోదాలలో పనిచేసిన ప్రశాంత్ రెడ్డికి కమిషన్లు వస్తే తప్ప ఏ పని చేయని అలవాటు ఉంది. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఆయనకు కనీస బాధ్యత కూడా లేదు. ప్రశాంత్ రెడ్డి ఏనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఈ సమస్య ఉందని అధికారులకు చెప్పలేదు హైదరాబాదులో సెక్రటేరియట్ వెళ్లి నియోజకవర్గానికి ఈ పని కావాలి ఈ పని పెండింగ్ లో ఉందని ఏనాడు అడగలేదు. ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి గారికి కనీస బాధ్యత లేదా ?
ప్రశాంత్ రెడ్డి గారికి ఏదైనా పని చేస్తే కమిషన్ రావాలి కమిషన్ లేనిదే పనిచేయని సంస్కృతి ఆయనది.

భీంగల్ లో వంద పడకల ఆసుపత్రి పూర్తికాకపోవడానికి కారణం ప్రశాంత్ రెడ్డి గారే 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఆసుపత్రిని పూర్తి చేయలేదు బిల్లులన్ని పెండింగ్ లో పెట్టి అభివృద్ధి చేస్తున్న అంటూ మభ్యపెట్టారు. మా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేస్తామని చెప్పారు అవును తప్పకుండా వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తెస్తాం. మీరు పెండింగ్ లో పెట్టిన ఆసుపత్రి బిల్లులని క్లియర్ చేస్తున్నాం, పనులు జరుగుతున్నాయి తప్పకుండా పూర్తవుతాయి. ఎన్నికల సందర్భంగా ప్రజలకు బడ్జెట్ లేని గృహలక్ష్మి పేరు మీద ఇండ్లకు తప్పుడు ధ్రువపత్రాలు ఇచ్చి మభ్యపెట్టినట్లు, కుల సంఘాలకు ఇష్టం వచ్చినట్లు భవన నిర్మాణాల కొరకు బడ్జెట్ లేని పత్రాలు ఇచ్చి మభ్యపెట్టినట్లు భీంగల్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు కూడా ఎటువంటి బడ్జెట్ అలోకేషన్ లేకుండా ఎన్నికల స్టంట్ కొరకు మంజూరు చేసినట్లు చేసి పనిచేయించారు. కనీసం దానికి బడ్జెట్ కూడా ప్రతిపాదించలేదు ఆ పని ఏవిధంగా జరుగుతుందో ప్రశాంత్ రెడ్డి చెప్పాలి. ఈ విధంగా ప్రజలను, కుల సంఘాలను, భీంగల్ పట్టణ ప్రజలను మోసం చేసిన చరిత్ర ప్రశాంత్ రెడ్డి గారిది పది సంవత్సరాలు అధికారంలో ఉండి భీంగల్ లో బస్ డిపోను తెరవలేదు ఎన్నికల సమయంలో బస్టాండ్ కు రంగులు వేసి ఆర్మూర్ నుంచి నాలుగు బస్సులు తెచ్చి పార్కింగ్ చేసి ఒక కంట్రోలర్ను పెట్టి బస్ డిపో తెరిపించాను అని చెప్పారు. వారు అధికారంలో ఉన్నప్పుడు భీంగల్ బస్ డిపో కొరకు ఎన్ని బస్సులను కేటాయించారో ప్రోసిడింగ్ కాపీని ప్రశాంత్ రెడ్డి గారు చూపించాలి. భీంగల్ బస్ డిపో తెరిపిస్తామని నేను ఏనాడూ హామీ ఇవ్వలేదు ప్రాక్టికల్ గా వర్కౌట్ కానప్పుడు ప్రజలను మభ్య పెట్టడం తప్పుదోవ పట్టించడం నా మరియు కాంగ్రెస్ పార్టీ నైజం కాదు. గత ప్రభుత్వం అరకొర నిధులను మంజూరు చేసి భీంగల్ పట్టణాన్ని అభివృద్ధిలో వెనుకకు నెట్టింది కానీ ఇప్పుడు ఈ ప్రజా ప్రభుత్వం ద్వార నగరాభివృద్ధి, అమృత్ 2.0,ఎఖఖీ×ణజ ద్వారా 54 కోట్ల రూపాయలను మంజూరు చేయించి పనులు చేయిస్తున్నాం. యుద్ధం వల్ల దీ ధర పెరిగిపోయినందున పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అయినప్పటికీ కాంట్రాక్టర్లను హెచ్చరించి పనులు చేయకపోతే టెండర్లను రద్దు చేస్తామని చెప్పాం ఇప్పుడు పనులు చేయని కొంతమంది కాంట్రాక్టర్ల టెండర్లను రద్దు చేశాం, పనులు రీటెండర్ చేయిస్తున్నాం. మాది వెనక్కి తగ్గే నైజం కాదు ప్రశాంత్ రెడ్డి గారికి ఏ అనుమానం అవసరం లేదు మీలా తప్పుకొని మేము పక్కకు వెళ్ళలేము కచ్చితంగా ప్రజా ప్రభుత్వం అనుకున్న పనులు చేసి తీరుతుంది. వరదలకు కొట్టుకుపోయిన బ్రిడ్జ్ గురించి ప్రశాంత్ రెడ్డి ఏనాడైనా ప్రభుత్వానికి తెలిపాడా కనీసం జిల్లా కలెక్టర్ గారికి సమస్య గురించి అడిగారా కేవలం ప్రభుత్వాన్ని ఏ విధంగా విమర్శిద్దామని ఆతృత తప్పితే ప్రజల సౌకర్యాలను మెరుగుపరుద్దామన్న ఆలోచనే లేదు. అధికారులతో ఫోన్ లో స్పీకర్ పెట్టి మాట్లాడి సోషల్ మీడియాలో పోస్ట్ చేసుకోవడం తప్పితే ఏనాడైనా చిత్తశుద్ధితో ప్రజల తరఫున అధికారులను అడిగింది ఉందా ? ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి ఆయన బాధ్యతను ఆయన సక్రమంగా నిర్వహించాలి. ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించారు కదా మీకు ఆ బాధ్యత లేదా ఏమైనా కమిషన్లు వస్తే తప్పితే తమరు పని చేయరా అని అన్నారు.

# కంటోన్మెంట్ లో కోట్ల విలువైన భూమిని రక్షించండి

## - మన్నే క్రిషాంక్ - హైదరాబాద్ కలెక్టర్ కు లిఖిత పూర్వక వినతి

## - మూడు శాఖలతో విచారణ చేపట్టాలని విజ్ఞప్తి



కంటోన్మెంట్, జూన్ 15:ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ పరిధిలోని తిరుమలగిరి మండలం తొకట్ట సర్వే నంబర్ 157/1లో ఉన్న దాదాపు 8 ఎకరాల ప్రభుత్వ భూమిని తక్షణమే పరిరక్షించాలని బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. బహిరంగ మార్కెట్లో సుమారు రూ. 800 కోట్ల విలువైన ఈ విలువైన ప్రజా ఆస్తిని కాపాడి, పేదలకు కేటాయించాలని కోరారు. చారిత్రాత్మకమైనా ఈ భూమి ప్రభుత్వ భూమిగా గుర్తించబడిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 1955 నాటి రికార్డులు, 1975-76 భూ ఆక్రమణ చట్టం కింద తీసుకున్న చర్యలతో పాటు పలు న్యాయపరమైన విచారణ చేపట్టి, ఈ స్థలంపై ప్రభుత్వ హక్కులు ఉన్నట్లు తెలిపారు. ఈ భూమిపై గతంలో ప్రైవేట్ వ్యక్తులు చేసిన హక్కుల వాదనలను కోర్టులు, రెవెన్యూ అధికారులు పలుమార్లు తిరస్కరించిన దాఖలాలు ఉన్నాయన్నారు. గత ఏడాది (2025లో) కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గణేష్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం ఇదే స్థలాన్ని ప్రభుత్వ భూమిగా పరిగణించి, ఇక్కడ 6,000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారని క్రిషాంక్ పేర్కొన్నారు. అయితే, దశాబ్దాలుగా ప్రభుత్వ పరిధిలో ఉన్న ఈ అత్యంత ఖరీదైన భూమి, ప్రస్తుతం అకస్మాత్తుగా ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లినట్లు తెలుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

సదరు స్థలం చుట్టూ రాత్రికి రాత్రే ప్రహరీ గోడ నిర్మించినట్లు సమాచారం రావడంతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన, అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ హక్కులు పదేపదే నిరూపితమైన ఇంతటి భారీ ప్రజా ఆస్తి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ భూమి యొక్క యాజమాన్య హక్కులు, సరిహద్దులు, ప్రస్తుత స్వాధీన స్థితిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. రెవెన్యూ, సర్వే, న్యాయశాఖల చారిత్రక రికార్డులను నిశితంగా పరిశీలించి, మూడు శాఖలతో సంయుక్త క్షేత్రస్థాయి ధృవీకరణ నిర్వహించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్‌ను అభ్యర్థించారు.

# కంకర పరిచారు... రోడ్డు మరిచారు..!

## అందే గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని కలెక్టర్‌కు వినతి.



సిద్దిపేట ప్రజాకలం జూన్ 15.

మిరుదొడ్డి మండలంలోని మారుమూల గ్రామమైన అందేకు వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో సుమారు 25 ఏళ్ల క్రితం నిర్మించిన రోడ్డు ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. మల్లన్నసాగర్ ప్రాజెక్టు పనుల కోసం మట్టి తరలింపు కారణంగా గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల రహదారి మరింత దెబ్బతినడంతో బస్సు రాకపోకలు కూడా నిలిచిపోయాయని తెలిపారు. రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో సిద్దిపేటకు ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది నెలల క్రితం కలెక్టర్‌కు వినతి అందజేయగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టకుండా కేవలం గుంతలు పూడ్చి కంకర పరచి పనులు నిలిపివేశారని పేర్కొన్నారు. ఎనిమిది నెలలు గడిచినా రోడ్డు నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డు దుస్థితి కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులు, కూలీలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆకుకూరలు, కూరగాయలను హైదరాబాద్, సిద్దిపేట, కరీంనగర్ తదితర ప్రాంతాలకు తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో అందే విలేజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ చైర్మన్ బుర్ర సతీష్, గ్రామ పెద్ద ఫక్రుద్దీన్, అందే ప్రవీణ్, వార్డు సభ్యుడు మహేష్, సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమకారుడు జి నరసింగరావు సేవలను గుర్తుచేసుకున్న పలువురు నాయకులు

మల్కాజిగిరి,జూన్ 15 (ప్రజా కలం ప్రతినిధి)

మాదిగ సంక్షేమ సంఘ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు జి నర్సింగ్ రావు మొదటి వర్ధంతి కార్యక్రమం మల్కాజిగిరి పటేల్ నగర్ లో వారి నివాసం వద్ద ఆదివారం జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమానికి వివిధ పార్టీల,కుల సంఘుల మాదిగ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని నర్సింగరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తను తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా ఎమ్మార్పీఎస్ చేపట్టిన,పిలుపునా కార్యక్రమాలలో పాల్గొని జాతి కూడా సేవ చేశారని గుర్తు చేశారు. వర్గీకరణ ఉద్యమంలో కూడా పాల్గొన్న వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, రాష్ట్ర నాయకులు ఏ విజయరావు మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ మనోహర్,సంధిగారి నర్సింగరావు,గణేష్, శంకర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురుగేష్, జెసి వెంకన్న, ఆనంద్,యాదగిరి,ఇస్తారి, భాస్కర్,రాజు,జంగమేష్, ఎల్లేష్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేటు భూములకు..

# 22-ఏ నుంచి మోక్షం కల్పించండి !

- సర్వే నెంబర్‌లోని మొత్తం విస్తీర్ణం.. - నిషేధిత జాబితాలో పెట్టడం అభ్యంతరం
- రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాను సవరించాలని - మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు విన్నవించిన బిల్డర్లు
- సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మను చౌదరి ఐఏఎస్
- త్వరలోనే సబ్ రిజిస్ట్రార్లతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కరిస్తామని హామీ



**మేడ్చల్/మేడిపల్లి జూన్ 15(ప్రజాకలం న్యూస్)**

ప్రైవేటు భూములను రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించాలని బిల్డర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను అభ్యర్థించారు. గత రెండు వారాల నుంచి ఉప్పల్, నారపల్లి, ఘట్‌కేసర్ సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో ప్రైవేటు భూములు,ప్లాట్లు రిజిస్ట్రేషన్ కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏవీ కన్ స్ట్రక్షన్స్ ఎండీ, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్స్ అసోసియోషన్ అధ్యక్షులు ఆకుల సత్యనారయణ ఆధ్వర్యంలో సోమవారం బోడుప్పల్, ఘట్కేసర్ మున్సిపల్ సర్కిల్స్ పరిధిలోని రియాల్టర్లు,బిల్డర్లు, బయ్యర్లు,వివిధ కాలనీల ప్రతినిధులు అంతాయిపల్లిలోని కలెక్టర్ కార్యాయలంలో మేడ్చల్ కలెక్టర్‌ను ప్రత్యేకంగా కలిసి రిజిస్ట్రేషన్ల సమస్యలపై మొరపెట్టుకున్నారు.

ఒక సర్వే నెంబర్‌లోని కొంత విస్తీర్ణం మాత్రమే ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నప్పటికీ ఆ సర్వే నెంబర్‌లోని మొత్తం భూ విస్తీర్ణంను 22-ఏ లో చేర్చడం వలన పట్టాదారులు, రియాల్టర్లు, బిల్డర్లు, బయ్యర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను, ఆస్తులను కాపాడుతూనే తమకు చెందిన ప్రైవేటు భూములను రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించాలని కలెక్టర్‌ను కోరారు.

**22-ఏ ను సవరించాలి...**

ఇటీవల రూపొందించిన 22-ఏ జాబితాను పుఃన పరిశీలించి, క్షేత్రస్థాయి విచారణ అనంతరం ఆ జాబితాను సవరించాలని కోరారు. ముఖ్యంగా మేడిపల్లి, ఘట్కేసర్ చుట్టుపక్కల రెవెన్యూ గ్రామాలలో ప్రైవేటు పట్టా భూములలోని లేఅవుట్‌లలోని ప్లాట్ యజమానులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని కలెక్టర్‌కు తెలిపారు. ప్రభుత్వ అనుమతితో ఎన్నో యేండ్ల కిందట లేఅవుట్‌లుగా అభివృద్ధి చేసిన ప్రైవేటు భూములలోని ప్లాట్లను కొత్తగా నిషేధిత ఆస్తుల జాబితాలో దర్శనమిస్తుండటంపై బిల్డర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ప్లాట్ యజమానులు, బిల్డర్లు, కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఆధారాలతో సహా కలెక్టర్‌కు వినితి పత్రం అందించారు. జక్క వెంకట్ రెడ్డి సారధ్యంలో కలిసిన బిల్డర్లు, రియాల్టర్లతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. సమస్య ఎక్కడెక్కడ ఉంది, క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ భూములను, ఆస్తులను మాత్రమే రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేర్చామని, సబ్ రిజిస్ట్రార్లతో త్వరలోనే సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని బిల్డర్లకు హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సామ సతీష్ రెడ్డి, బిల్డర్లు రమేష్, జనార్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ రెడ్డి, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, అరుణ్, నర్సింహ్మారెడ్డి, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, మునికుంట కిరణ్ గౌడ్, అశోక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలన దేశ అభివృద్ధికి బలమైన పునాది

## 12 ఏళ్ల పాలన, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



సికింద్రాబాద్: జూన్ 15: ప్రజా కలం ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్ బీజేపీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమని కి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్,రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. మోదీ ప్రభుత్వం దేశ అభివృద్ధి, సంక్షేమం,జాతీయ భద్రత,మౌలిక సదుపాయాల రంగాల్లో చారిత్రాత్మక మార్పులకు నాంది పలికిందని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ మాట్లాడుతూ, 2014లో దేశ ప్రజలు మోదీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసం గత 12 ఏళ్లలో అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందన్నారు. విశ్వాసం --అభివృద్ధి-- జనకళ్యాణం అనే సంకల్పంతో కేంద్రప్రభుత్వం పేదలు,రైతులు,మహిళలు,యువత, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని వివరించారు. జీఎస్టీ అమలు,మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా,ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలబెట్టారని కొనియాడారు. సామాజిక సంక్షేమ రంగంలో ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు. జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, వందే భారత్ రైళ్లు, నూతన విమానాశ్రయాల నిర్మాణంతో మౌలిక సదుపాయాల రంగాన్ని వేగవంతమైన అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని పేర్కొన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప మాట్లాడుతూ, డిజిటల్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేశామని, యూపీఐ చెల్లింపులు ప్రపంచానికే భారతదేశ సాంకేతిక సామర్థ్యాన్ని చాటిచెప్పాయని అన్నారు. ఆధార్ ఆధారిత సేవలు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానం ద్వారా అవినీతిని అరికట్టి, లబ్ధిదారులకు నేరుగా ఫలాలు అందేలా చేశామని గుర్తుచేశారు. జాతీయ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ రాజీపడలేదని, సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడుల ద్వారా దేశ సార్వభౌమత్వాన్ని కాపాడిందని వివరించారు. ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలు, అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఉచిత టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు, కోట్లాది కుటుంబాలకు ఉచిత ధాన్యం పంపిణీ చేసి ఆదుకున్న విషయాన్ని గుర్తుచేశారు. దేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతంగా మార్చేందుకు ప్రధాని మోదీ నిర్దేశించిన “వికసిత్ భారత్” లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇంచార్జ్ నందనం దివాకర్, సీనియర్ నాయకులు వెంకటరమణి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మేకల సారంగపాణి, నందు, రమేష్, ఉపాధ్యక్షులు కనకట్ల హరి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్‌లోని ‘జె.ఆర్ ఫ్యామిలీ ధాబా’పై టాస్క్‌ఫోర్స్, గజ్వేల్ పోలీసుల సంయుక్త దాడి

## 55.7 లీటర్ల మద్యం స్వాధీనం

గజ్వేల్: 15 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరియు గజ్వేల్ టౌన్ పోలీసులు సంయుక్తంగా గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ గ్రామంలోని ‘జె.ఆర్ ఫ్యామిలీ ధాబా’పై మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ధాబాలో అక్రమంగా నిల్వ ఉంచిన






మొత్తం 55.7 లీటర్ల మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం నిల్వ చేసి విక్రయాలకు పాల్పడిన ధాబా యజమాని అర్రవెల్లి రవి (45) పై కేసు నమోదు చేసినట్లు గజ్వేల్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తెలిపారు. అలాగే, ధాబాలో అక్రమంగా మద్యం సేవిస్తున్న 17 మంది వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ,తమ ప్రాంతంలో ఎలాంటి అక్రమ లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించిన వెంటనే డయల్ 100 లేదా టాస్క్‌ఫోర్స్ ఫోన్ నంబర్ 8712667447కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దీపల్లి అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు

శంషాబాద్ షాద్‌నగర్ జూన్ 15, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రధాన కార్యదర్శి దీపల్లి అశోక్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి జిల్లా నలుమూలల నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యకర్తల హర్షాధ్వానాలు, కోలాహలంతో పార్టీ కార్యాలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి



ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అశోక్ గౌడ్ మరింత ఉత్సాహంతో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తారని, భవిష్యత్తులో షాద్‌నగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగరవేస్తారని ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు అత్యంత ధీమా వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి బీజేపీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కోటక్ మ్యూచువల్ ఫండ్ నుంచి కొత్త SIF ఫండ్ ప్రారంభం

## హైబ్రిడ్ లాంగ్-షార్ట్ స్ట్రాటజీతో ఇన్ఫినిటీ హైబ్రిడ్ ఫండ్ విడుదల

ముంబై, జూన్ 15, (ప్రజా కలం ప్రతినిధి)

కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (కోటక్ మ్యూచువల్ ఫండ్) కొత్తగా స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (SIF) కేటగిరీలో తన తొలి ఫండ్‌ను ప్రారంభించింది. “కోటక్ ఇన్ఫినిటీ హైబ్రిడ్ లాంగ్-షార్ట్ ఫండ్” పేరుతో ఈ న్యూ ఫండ్ ఆఫర్ (NFO) జూన్ 15, 2026న ప్రారంభమై జూన్ 29, 2026 వరకు అందుబాటులో ఉండనుంది.

SEBI ఇటీవల ప్రవేశపెట్టిన SIF కేటగిరీలో ఇది తొలి ఫండ్‌లలో ఒకటిగా నిలిచింది. సంప్రదాయ మ్యూచువల్ ఫండ్స్‌కి, PMS మరియు AIF వంటి అధునాతన పెట్టుబడి ఉత్పత్తుల మధ్య గ్యాప్‌ను పూడ్చే విధంగా ఈ కొత్త కేటగిరీని రూపొందించారు.

ఈ ఫండ్‌లో ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్‌తో పాటు షార్ట్ పొజిషన్లు, ఆర్బిట్రేజ్ అవకాశాలు వంటి వ్యూహాలను వినియోగించనున్నారు. మార్కెట్ పరిస్థితుల ఆధారంగా నెట్ ఈక్విటీ ఎక్స్‌పోజర్‌ను డైనమిక్‌గా నిర్వహించడం ఈ ఫండ్ ప్రత్యేకతగా పేర్కొన్నారు. డౌన్‌సైడ్ రిస్క్‌ను తగ్గిస్తూ, వోలటైల్ మార్కెట్లలో కూడా రాబడులను సమతుల్యం చేయడమే లక్ష్యంగా ఉందని సంస్థ తెలిపింది.

కోటక్ మ్యూచువల్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ నీలేష్ షా మాట్లాడుతూ, “ఇది పెట్టుబడి రంగంలో కొత్త దశ. లాంగ్-షార్ట్ స్ట్రాటజీల ద్వారా మార్కెట్ సైకిల్స్‌ను మెరుగుగా నావిగేట్ చేయవచ్చు” అని తెలిపారు.

ఫండ్ మేనేజర్ కల్పేష్ జైన్ మాట్లాడుతూ, “ఈ ఫండ్ ఈక్విటీతో పాటు డెరివేటివ్స్, ఆర్బిట్రేజ్ అవకాశాల్లో పెట్టుబడులు పెట్టి రిస్క్‌ను సమతుల్యం చేస్తుంది” అని పేర్కొన్నారు.

సంస్థ ప్రకారం, ఇది పెట్టుబడిదారుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా రూపొందించిన డిఫరెన్షియేటెడ్ ఇన్వెస్ట్‌మెంట్ సొల్యూషన్‌గా నిలుస్తుందని తెలిపింది.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com